మన
మహబూబ్‌నగర్
వనపర్తి - గద్వాల్ - నాగర్‌కర్నూల్
సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు : 16

- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు
- విద్యుత్ కాంతులతో జిగేల్‌మన్న జిల్లాలు
- వాడవాలా యువత కేరింతలు, టాపాసుల మోత
- కళకళలాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన
- మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు
- అర్ధరాత్రి పొద్దుపోయే వరకు రస్తాల్లో వాహనాల రద్దీ

2018 న్యూ.. జోష్



గడిచిన కాలమానికి (2017) వీడ్కోలు పలుకుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరానికి ఉమ్మడి జిల్లాల వాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నలు, పెద్దలు ఇలా ప్రతి ఒక్కరు ఆదివారం అర్ధరాత్రి పొద్దుపోయే (సోమవారం తెల్లవారు ఝూము) వరకు ఉత్తే జపరమైన వాతావరణంలో గడిపారు. ఇల్లు, వీధులు, రహదారులు, వ్యాపార దుకాణ సముదా యాలు, మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, రిస్టార్టులు ఇలా ఎక్కడ చూసిన పండుగ వాతావరణం చోటు చేసుకొంది. ఎవరికి వారే సరికొత్త విధానంతో కొత్త ఏడాదికి వెల్కమ్ చెబుతూ సంబు రాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శుభాకాంక్షలు చెప్ప కుంటూ అలైబలై చేసుకన్నారు. రోడ్లపై రైరై అంటూ బైక్‌లపై షికార్లు కొడుతూ యువత ఉత్సాహంగా గడిపారు. హుషారెక్కించే పాటలతో స్టెప్పలేస్తూ.. జోష్ నింపారు.

శాంతి భద్రతలను
పరిరక్షించాం

- నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులు పాత్ర ఎనలేనిది
- నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులు 2017 సంవత్సరం సాధించిన విజయాలు
- జిల్లా ఎస్పీసన్‌ప్రీత్‌సింగ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి,డిసెంబర్31, మనంన్యూస్ః

నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులు శాంతి భద్రతల నిర్వాహనకై అన్ని రకాల చర్యలు పో లీస్ పరంగా చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ''మనం''తో వెల్లడించారు.2017 సంవత్సరంలో పోలీసుల పాత్రపై సమాచారం ఇచ్చారు. శాంతి భద్రతలకు సంబందించి జిల్లాలో శాంతి యుతంగా ముఖ్యమైన పండుగలు అయినటువంటి వినాయకచవితి, శ్రీరామ నవమి, రంజాన్, మిలాద్ ఉన్‌నబీ, మహాశివరాత్రి, క్రిస్మస్, ముఖ్యమైన జాతరల బందోబస్తు, విద్యార్థుల అలజడులు శాంతి యుతంగా నిర్వహించడం జరిగింది. మహత్మగాంధీ, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు నీటి విషయం, నల్లమల అటవీప్రాంతం నుండి యూరేనియం,

మిగతా 2లో

పంజా విసురుతున్న
ఇసుకాసురులు

- పోలీసులదే ప్రధాన భూమిక
- ఇసుక వాహనాల వెంట వెళ్లి డంప్ చేయిస్తున్న తీరు
- రాత్రంతా అక్రమ ఇసుక సరఫరా
- అక్రమ దందాకు పోలీసులు, రిపోర్టర్లు కలువడంపై తీవ్ర చర్చ
- వ్యవస్థను మారుస్తారనుకున్న వారే సమస్యగా మారిన వైనం
- పోలీసు ఉన్నతాధికారులు స్పందించకుంటే సమస్య జఠిలం
- అక్రమ ఇసుక దందాతో కల్వకుర్తి పోలీసులకు మాయని మచ్చ



కల్వకుర్తిలోని పోలీస్‌స్టేషన్ కార్యాలయం

2 లో

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

- భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తా
- నియోజకవర్గ, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

16 లో

అడవి జంతువు
దాడి
వ్యక్తి మృతి

వివరాలు 3 లో

పంజా విసురుతున్న ఇసుకాసురులు

కల్వకుర్తి, డిసెంబర్30, మనంన్యూస్ : సమసమాజ నిర్మాణంలో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ అనేది అత్యంత ప్రధానమైంది. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల బాధ్యతే కీలకం. నవ సమాజ నిర్మాణంలో భాగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయడంతో పాటు సమాజ మార్పుకు అలుపెరుగని కృషి చేసేవారు రిపోర్టర్లు. అయితే వారే ప్రస్తుతం సమాజానికి పెద్ద తలనొప్పిగా మారారు. పోలీసు వ్యవస్థతో పాటు, రిపోర్టర్లుగా చెలామణి అవుతున్న కొందరు వ్యక్తుల తీరుతో అటు పోలీసు వ్యవస్థకు, ఇటు రిపోర్టింగ్ వ్యవస్థను అబాసు పాలయ్యేలా వ్యవహరిస్తూ మాయని మచ్చను తీసుకువస్తున్నారు. పాలమూర్ పూర్వ జిల్లా పరిధిలోని ఏ నియోజకవర్గంలో కొనసాగిన విధంగా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏడాదంతా అక్రమ ఇసుక దందా కొనసాగడం పరిపాటి. అయితే అక్రమ ఇసుకదందాలో గతంలో ప్రధాన భూమిక పోలీసులదే ఉండేది. ప్రస్తుతం పోలీసులతో కొంత మంది రిపోర్టర్లు చేరి అక్రమ ఇసుక దందాను మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరసిల్లేలా చేస్తున్నారు. అయితే స్వలాభాల కోసం పోలీసులు, రిపోర్టర్లు అక్రమ దందా కొనసాగించేందుకు చేతులు కలుపడంపై కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలీసులు, రిపోర్టర్ల పనితీరు కంచే చేను మేసిన చందంగా తయారైందని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే పోలీసు వ్యవస్థతో పాటు, రిపోర్టింగ్ వ్యవస్థలు ప్రజలకు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాకు ఆజ్యం పోస్తున్న కల్వకుర్తి పోలీసులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతంలోని విద్యావంతులు, మేదావులు, ప్రజలు కోరుతున్నారు.

ఏడాదంతా సందడే సందడి...

పాలమూర్ పూర్వ జిల్లా వ్యాప్తంగా ఎక్కడా లేనివిధంగా కల్వకుర్తి ప్రాంతంలో ఏడాదంతా అక్రమ ఇసుక దందాకు సంబందించిన సందడి నెలకొంటుంది. గతంలో డిండి చింతపల్లి గ్రామ శివారు నుంచి రికార్డు స్థాయిలో అక్రమ ఇసుక దందా కొనసాగింది. హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వందల కొద్ది లారీలు, ట్రాక్టర్లు, ఇతర ప్రత్యేక వాహనాల ద్వారా ఇసుకను భారీగా తరలించారు. ఈ క్రమంలో పోలీసు, రెవెన్యూ శాఖలకు సంబందించిన అధికారులతో పాటు, రాజకీయ నేతలకు లక్షల్లో డబ్బు చేతులు మారింది. దీంతో అడ్డు అదుపులేకుండా అక్రమ ఇసుక దందా కొనసాగింది. ఈ క్రమంలో స్థానికంగా కూలీ పనులు చేసే వారికి వాహనాల్లో ఇసుకను నింపేందుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో సమీపంలోని గ్రామాలకు చెందిన ప్రజలు సైతం అక్రమ ఇసుక దందాపై ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదు. అక్రమ ఇసుక దందాకు సహకరించిన అధికారులు మాత్రం భారీగా డబ్బులు దండుకున్నారు.

డంపింగ్ ఇసుకకు భలే గిరాకి...

డిండి చింతపల్లి గ్రామ శివారుతో పాటు ఇసుక విరివిగా లబించే ప్రాంతాల నుంచి ఇసుకను వాహనాల్లో సేకరించి పొలాల గట్లు తదితర ప్రాంతాల్లో భారీగా ఇసుకను డింపింగ్ చేశారు. అయితే అక్రమంగా డంపింగ్ చేసిన ఇసుకకు ప్రస్తుతం భారీగా డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం ఇసుక కొరత తీవ్రం కావడంతో ధరలు రెట్టింపు కావడంతో ఇసుకాసురుల పంట పండుతుంది. గతంలో డంపింగ్ చేసిన ఇసుకను ప్రస్తుతం ట్రాక్టర్లు తదితర ప్రత్యేక వాహనాల్లో తరలిస్తూ భారీగా డబ్బులు దండుకుంటున్నారు. దీంతో పాటు ప్రభుత్వ, ఆలయాలు తదితర ప్రత్యేక నిర్మాణాల కోసం వే బిల్లుల ద్వారా ఇసుకను పొందే క్రమంలో ఒక్కో వే బిల్లుపై అధిక ఇసుకను తరలిస్తూ మరోవైపు డబ్బులు దండుకుంటున్నారు.

అక్రమార్కులు ఆడిందే ఆట...

నిబంధనలను అనుసరించి వే బిల్లుల సాయంతో ఇసుకను సరఫరా చేస్తున్న వారు అధికారుల తీరుతో ఇబ్బందులు పడుతుంటే అక్రమార్కులు మాత్రం అధికారుల అండతో అక్రమ ఇసుక దందా కొనసాగిస్తూ భారీగా డబ్బులు దండుకుంటున్నారు. వాస్తవానికి వేబిల్లు ప్రకారం నిర్ణీత టన్నుల లెక్కలో ఇసుకను వాహనాల్లో తరలిస్తే ఇసుక సరఫరా చేసే వారికి ఎలాంటి లాభం ఉండదనేది జగమెరిగిన సత్యం. దీంతో వేబిల్లుతో ఇసుకను సరఫరా చేసే వారు కొద్ది మొత్తంలో అధిక ఇసుకను తరలిస్తారు. అయితే వే బిల్లుల ద్వారా ఇసుక సరఫరా చేయడంతో తమ పప్పులు ఉడకవని, తమ గిరాకి దెబ్బతింటుందని గుర్తించిన అక్రమార్కులు పోలీసుల సాయంతో వేబిల్లులో వచ్చే ఇసుక కొద్ది మొత్తంలో అధికంగా ఉన్నప్పటికీ పోలీసులకు అక్రమ ఇసుక దందా కొనసాగుతుందని సమాచారం ఇస్తూ వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తూ ఇసుక తరలించకుండా అడ్డుకుంటున్నారు. అయితే రిపోర్టర్లు, పోలీసులకు సంబందించిన వాహనాలకు మాత్రం సాయంత్రం అయ్యిందంటే చాలు రాత్రంతా పదుల సంఖ్యలో వాహనాల్లో ఇసుకను తరలిస్తూ భారీగా డబ్బులు దండుకుంటున్నారు.


కల్వకుర్తిలోని పోలీస్‌స్టేషన్ కార్యాలయం

ఇబ్బందులు పడుతున్న సామాన్యులు...

అధికారం ఉందనే నెపంతో పోలీసులు, అవకాశం ఉందనే ఉద్దేశ్యంతో రిపోర్టర్లు నేరుగా అక్రమ ఇసుక దందాకు తెగబడుతూ కృత్రిమ ఇసుక కొరతను సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండ్ల నిర్మాణం తదితర అవసరాల కోసం ఇసుక లబించక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు నిర్మాణం సంగతి దేవుడెరుగు కాని, కనీసం బాత్‌రూమ్‌లు సైతం నిర్మించుకోవాలన్నా తట్టెడు ఇసుక లబించని పరిస్థితి కల్వకుర్తి ప్రాంతంలో నెలకొంది. ఈ పరిణామంతో కల్వకుర్తి ప్రాంతంలోని ప్రజలు పోలీసులు, రిపోర్టర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్వకుర్తి ప్రాంతంలోని వీరి తీరుపై గతంలోనూ ఆరోపణలు రావడంతో కొంద మంది పోలీసు సిబ్బందిని కల్వకుర్తి నుంచి జిల్లా కేంద్రానికి మార్పు చేయడం జరిగింది.

అయితే ఇసుకాసురులతో సత్సంబాలు నెరిపే అక్రమ అధికారులు కల్వకుర్తిలో కాకుండా జిల్లా కేంద్రానికి వెళ్లడంతో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రత్యేకంగా పైరవీలు కొనసాగించి తిరిగి అక్రమార్కులు కల్వకుర్తికి వచ్చేలా చేసేరంటే కల్వకుర్తిలో ఇసుక దందాలో లభాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తుంది. ఈ పరిణామంపై ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి విచారణ నిర్వహించి బాధ్యులైన పోలీసులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

శాంతి భద్రతలను పరిరక్షించాం

(మొదటి పేజీ తరువాయి)..

నిల్వల సేకరణ విషయంలో అలజడి, మిషన్ భగీరథ భూమి సేకరణ విషయం అమ్రాబాద్, ఘర్షణ సంఘటన, అమ్రాబాద్ టైగర్ రిజర్వుడ్ ఫారెస్టు, వటవర్లపల్లి సంఘటన విషయంలో పోలీసులు శాంతి భద్రతల రక్షణకు అదునాతమైన పద్దతులను అవలంభించారు.

జిల్లాలో గుడుంబా రహిత సమాజం కోసం గుడుంబా మరియు మందుకల్లు అలవాటు నుండి గ్రామాలను బయటకు తెచ్చేందుకు ప్రతి గ్రామంలో ప్రెండ్లీపోలీస్ ఏర్పాటు.

ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్...

ఫ్యామిలి కౌన్సిలింగ్ నిమితం ఒక నూతన భవనం జిల్లా పోలీస్ కేంద్రంలో 2017లో ఏర్పాటు చేయడం జరిగింది.

మెడికల్ క్యాంపు...

పోలీస్ అమరవీరుల దినోత్సవం సంధ ర్భంగా 2017లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

హరితాహరం...

హరితాహరం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండు విడతలుగా లక్షా 94767 మొక్కలు నాటడం జరిగింది. మొక్కలకు ట్రిగార్డ్స్ (రక్షణకవచం)లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

బాల్యవివాహల నిర్మూలన...

బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి గ్రామాలలో పోలీస్‌లను ఏర్పాటు చేసి బాల్య వివాహల నిర్మూలనకు సమాచారం కోసం ఉన్నతాధికారులకు బాల్యవివాహాలను అడ్డుకునేందుకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు.

ఆత్మహత్యల నిర్మూలన...

ప్రజల స్థితి గతులు అంచనా వేసి ఆ గ్రామంలో ప్రజల మనోధైర్యం పెంపొందించేలా వారికి ఆపదలోపోలీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది.ఆరోగ, సమస్యల వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ గుర్తించి చికిత్స నిమ్మితం మెడికల్ ఆఫీసట్ ఏర్పాటు.

మూఢనమ్మకాల నిర్మూలన...

మూఢనమ్మకాలు గ్రామాలలో నిర్మూలించేందుకు గానూ గ్రామ పోలీస్‌ను ఏర్పాటు చేసి మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు.

రహదారి భద్రత...

రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా జిల్లా కవాత్‌మైదానం,అ న్ని పోలీస్ కార్యాలయాలలో రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వాహన చోదకులందరికి ట్రాఫిక్, రోడ్డు సెప్టీ అవగాహన కల్పించడం, పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించి ప్రజలకు హెల్మెట్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన ప్రతి రోడ్డుయొక్క ప్రమాద సూచిని తెలిపే సూచికలు ఏర్పాటు.

వాట్సప్ నంబరు ఏర్పాటు...

ప్రజలు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు తెలిపేందుకు వాట్సఫ్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకరావడం జరిగింది.

వాట్సప్ నంబర్ 7901099466

కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల యువకులు

అచ్చంపేట, డిసెంబర్31, మనంన్యూస్: అచ్చంపేట పట్టణంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే వంశీకష్ణ సమక్షంలో అచ్చంపేట జూబ్లీనగర్ కాలనీ 1వ వార్డు టిడిపి, టిఆర్ఎస్, భాజపా నుంచి 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.ఈ సంధర్భంగా వంశీకష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో విఫలం చెందాయ న్నారు. ఈ క్రమంలో యువకులు కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతునా ్నరన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు చేర ును్నారన్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయడంలో విఫలం చెందిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను దష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలో యువతరం చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామనాథం, ప్రమోద్, జావీద్, శంకర్, అజయ్, షరీఫ్,శివ పాల్గొన్నారు.

ఉమమాహేశ్వర కొండపైకి ప్రత్యేక బస్సులు

అచ్చంపేట,డిసెంబర్ 31,మనం న్యూస్:కోత్త సంవత్సరం సందర్భంగా అచ్చంపేట మండల పరిధిలో ఉన్న ఉమమాహేశ్వర దేవస్దానానికి భక్తులు అధిక సంఖ్యలో హజారౌతరన్న విషయాన్ని తెలుసుకోని దేవస్దాన అధికారులు ముందస్తుంగా హ్యాపి న్యూయార్ వెడుకల సందర్బంగా ప్రత్యేకంగా ఆర్‌టిసి బస్సులను నడిపించడం జరుగుతుందని అలయ కమిటి చేర్మేన్ కందూరి సుదకార్ తెలిపారు. అచ్చంపేట పట్టణం నుండి ఉమమాహేశ్వర కొండపైకి సోమవారం ఉదయం నుండి సాయత్రం వరకు బస్సులను నడిపించడం జరుగుతుందన్నారు. దేవస్ధానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండ ప్రత్యేక ఎర్పాట్లు చేసామని చేర్మేన్,కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో ఫ్లెక్సీల రగడ



ఊరి చివర చిరిగిన జైపాల్ రెడ్డి, చిన్నారెడ్డి కాటం ప్రదీప్ గౌడ్ ఫ్లెక్సీలు


రొడ్డు ప్రక్కన పడివున ఫ్లెక్సీ


కాటం ప్రదీప్ గౌడ్ ఫ్లెక్సీలను తొలగిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, డిసెంబర్31, మనం న్యూస్: దేవరకద్ర మాజీ జెడ్పిటీసీ ప్రదీప్ గౌడ్ పట్టణంలో నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మండల కాంగ్రెస్ నాయకులు తొలగించి అదే స్థలంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డోకూరు పవన్ కుమార్ ఫ్లెక్సీలను ఏర్పాటు చే యడంతో ప్రజలు ఆచ్చర్యానికిలోనై చూడటం వారివంతైంది. మాజీ జెడ్పిటీసీ ప్రదీప్ గౌడ్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలను తొలగించి డోకూరు ఫ్లెక్సిలను ఏర్పాటు చేయడం ఏంత వరకు సంమజసం అన్ని పజలు గొనుకుంటున్నారు.

ఇంకుడు గుంత తీసుకున్న కానిస్టేబుల్

ప్రశంసించిన కాలనీ వాసులు


తాను స్వయంగా ఇంకుడు గుంత తోడుకున్న కానిస్టేబుల్

అచ్చంపేట రూరల్, (డిసెంబర్ 31), మనంన్యూస్ : ఆదర్శనగర్‌కాలనీ కి చెందిన బొజ్జ గాని వెంకటేష్ వృత్తి రిత్యా కానిస్టేబుల్ కాగా 9వ వార్డులో నివాసం ఉంటున్నాడు. 9వ వార్డు కౌన్సిలర్ ఎం. లావణ్య మోతీరాం ఇంకుడు గుంత తీసుకోవాలని ఇంటి ఇంటి ప్రచారం లో భాగంగా చెప్పిన కౌన్సిలర్ మాటలను తీసివేయకుండా స్వంతంగా తానే ఇంకుడు గుంత తీసుకున్నాడు. కానిస్టేబుల్ వెంకటేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కౌన్సిలర్ తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకుంటే భూగర్భజల మట్టం పెరగడమే కాకుండా కాలుష్య నివారణ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఇట్టి విషయమై కాలనీ వాసులు కానిస్టేబుల్ బొజ్జగాని వెంకటేష్‌ను ప్రసంశించారు. కాలనీ ప్రసిడెండ్ బాస్కర్, జనరల్ సెక్రటరీ మోతీరాం, ఎరుకలి సంఘం ప్రసిడెంట్ మల్లయ్య అర్జునయ్య, పాండు బాలు, కంప శంకర్ తదితరులు ఉన్నారు.

బీసీ హాస్టల్‌ను సందర్శించిన టీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్ పల్లయ్య


విద్యార్థులతో మాట్లాడుతున్న టీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్

ఇటిక్యాల డిసెంబరు 31 మనం న్యూస్ : మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో గల బీసీ హాస్టల్‌ను ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా టీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్ పల్లయ్య హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రభుత్వం హాస్టల్లో అందిస్తున్న మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే కాస్మోటిక్ చార్జీలు సకాలంలో అందుతున్నాయో లేదోనని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. తాగునీటి కొరత ఉందని బోర్ల ద్వారా ఫ్లొరైడ్ వాటర్ వస్తుందని, హాస్టల్‌కు చుట్టూ ప్రహారీగోడ నిర్మించాలని, గ్రామస్తులు ప్రహరి గోడల లేకపోవడంతో బహిర్భూమికి హాస్టల్ వెనుక భాగంలో వస్తున్నారని దీంతో ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, రవి, మహేష్, సందీప్‌గౌడ్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ విద్యారంగానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం: ఎస్ఎఫ్ఐ


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు.

అచ్చంపేట రూరల్, (డిసెంబర్ 31), మనంన్యూస్ : : బారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్బావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంపైన స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం జెండను ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి వర్ధం సైదులు ఆవిష్కరించడం జరిగింది. అంతకంటే ముందు టౌన్ అధ్యక్షులు శంకర్ , భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30, 31 కేరళ రాష్ట్ర రాజదాని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు విద్యార్థి సమస్యలే ఎజెండాగా పెట్టుకొని ఆసమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న గణత ఎస్ఎఫ్ఐ కి ఉందన్నారు. శాస్త్రీయమైన ఆలోచన కలిగి ఉండాలని వారు అన్నారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి ప్రయివేటు పరంగా చేయడానికి కుట్ర చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా విద్యార్థిలోకం ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. బడుగు, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో 10శాతం ఫీజులు పెంచుకోవచ్చు అని తిరుపతిరావు కమిటీని ఖండిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ కార్యదర్శి శివనాయక్, శివయాదవ్, వంశీ , రవినాయక్, రియాజ్ రవి, సేవ్యానాయక్ రాజు, సీతారం రమేష్ నాయకులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాదీనం

మక్తల్ డిసెంబర్ 31,మనం న్యూస్: మక్తల్ పట్టణంలో నిబంధనలకు విరుద్దంగా గుట్కా, మిరాజ్ ఉత్పత్తులను విక్రయిస్తున్న కిరాణ షాపులపై దాడులు నిర్వహించడం జరిగిందని ఎస్సీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని వినోద్ కిరాణం, శ్రీనివాస కిరాణషాపులపై దాడులు చేసి సుమారు 50కిపైగా గుట్కా , మిరాజ్, నిషేదిత ఉత్పత్తులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిర్వాహకులు గణేష్, రమేష్‌లను అదుపులో తీసుకుని వారిపై కేసులు నమోదు చేశామన్నారు. నిషేదిత ఉత్పత్తులను ఎవరూ విక్రయించరాదని, అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


అక్రమంగా విక్రయిస్తున్న గుట్కాప్యాకెట్లను సీజ్ చేసిన దృశ్యం.

కాంగ్రెస్ కార్యకర్త మృతి

– సంతాపం ప్రకటించిన నాయకులు


మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

మదనాపురం డిసెంబర్ 31, మనం న్యూస్: మండల పరిదిలోని దుప్పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పట్నం కుర్మన్న ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్‌నాయకులు జిల్లా మైనార్టీ కార్యకర్త ఖాజామైనోద్దీన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రాజు, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, రాములు, అరుణ్‌కుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం మృతుని కుమారుడు మహేష్‌కు పార్టీ తరుపు రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

అడవి జంతువు దాడి వ్యక్తి మృతి



అచ్చంపేట, డిసెంబర్ 31,మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకలకు శ్రీశైల్ల మల్లన్న సన్నిధిలో జరుపుకునేందుకు తలకొండపల్లి మండలం నుండి తన స్నేహితుతో కలిసి శ్రీశైలం వెలుతు మార్గమధ్యలో వటువర్లపల్లి సమీపంలో గల మారేడ్‌బావి దగ్గర ప్రదాన రొడ్డు మార్గంలో వెలుతున్న మల్లేష్ అనే వ్యక్తికి అదివారం రాత్రి 7 గంటలకు అడవిలో సంచరిస్తున్న కనితి అనే జంతువు మల్లేష్‌పై దాడి చేసింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యావని స్నేహితులు తెలిపారు. అతనిని అచ్చంపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షలు నిర్వహించి అనంతరం మెరుగైన చికిత్సకోసం హైద్రాబాద్‌కు తరలించగా.. ఆసుప్రతిలో చికిత్స పొందుతూ చనిపోయాడు.

కేంద్ర మంత్రి ఆనంద్‌కుమార్ హెగ్డేను మంత్రి పదవి నుండి తొలగించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహులు

మహబూబ్‌నగర్ టౌన్ డిసెంబర్ 31,మనం న్యూస్: తెలంగాణ మాలమహానాడు ముఖ్యనాయకుల సమావేశం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా అధ్యక్షులు మిట్టమీది బాల్‌రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నర్సింహ్మయ్య మాట్లాడుతూ కర్నాటకలోని కొప్పల్ జిల్లాలో కుక్‌నూర్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మేము రాజ్యాంగాన్నిమార్చడానికి వచ్చాము అందుకోసమే మేము ఉన్నది అని మాట్లాడిన అనంద్‌కుమార్ హెగ్డే మాటలను ఆయన ఖండించారు. ఈ దేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ద్వారానే నేనే ప్రధానమంత్రిని అయ్యాను అని మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తన కేబినేట్‌లో ఉన్న మంత్రి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ రాజ్యాంగాని మార్చడానికి మేము వచ్చాం అని మాట్లాడితే కనీసం దాని మీద స్పందించకుండా ,మాట్లాడకుండా ప్రధానిగానే ఇతర బాజాపా నాయకులు ఉండడాన్ని ముము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 71సంవత్సరాలు గడిచిన ప్రపంచంలోని దేవాల కన్నా భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పదని, విభిన్న మతాలు, విభిన్న కులాలు, చిన్న కులాలు ఉన్నప్పటికి అందరికి సమాన అవకాశాలు కలిపించి భిన్నత్వంలో ఏకత్వంగా నిలిచిన అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భారతదేశం నిలవడానికి కారణం భారత రాజ్యాంగం అన్నారు. ఈ రాజ్యాంగం వంద సంవత్సరాలు గడిచిన కూడా అబేడేట్‌గా ఉంది. రాజ్యాంగాన్ని మార్చడానికే వచ్చాం అని మాట్లాడిన కేంద్రమంత్రిని మంత్రి పదవి నుండి, కేంద్ర క్యాబినేట్ నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మిట్టమీది బాల్‌రాజు, ఉపాధ్యక్షులు కానుగడ్డ నరేందర్‌రాజ్, బాలకిష్టయ్య, జిల్లా నాయకులు యాదయ్య, అశోక తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న నల్లమల ప్రజలు

అచ్చంపేట,డిసెంబర్ 31,మనం న్యూస్: అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల ప్రజలు హ్యాపి న్యూయార్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 2017సం॥కు విడ్కోలు పలుకుతు 2018 సం॥లోకి అడుగు పేడుతున్న శుభ సందర్భంగా అదివారం అర్ధరాత్రి 12గం॥ ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరినోకరు తెలుపుకుంటు అనందడోలికల్లో యువకులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు, అలింగనం చేసుకుంటు న్యూయార్ వెడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిదంగా పలువురు కేక్‌లను కటచేసి ఒకరినోకరు స్వీట్లను తినిపించుకున్నారు. 2018 సంవత్సరంలో అంత శుభం కలుగలని వారివారి తల్లిదండ్రులు దీవ్వెనాలు ఇచ్చారు. ఎక్కడ కూడ అవంచనీయ సంఘటనలు చోటుచేసు కోకుండ ఆయా మండలాల పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘూతో పాటు భారీ బందోబస్తులను ఎర్పాటు చేసారు.

బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం



బోర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మక్తల్ డిసెంబర్ 31,మనం న్యూస్: మక్తల్ పట్టణంలోని 9వ వార్డులోని దేశాయి వద్ద రిజియాబస్తి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో బోరు డ్రిల్లింగ్ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థకు చెందిన ఇస్మాయిల్ , అబ్దుల్ కవి మాట్లాడుతూ తమ సంస్థ ఆద్వర్యంలో ఇప్పటికే పట్టణంలో పలు చోట్ల బోర్లు వేయడంతో పాటు స్థానికులకు నీటి సమస్యను పరిష్కరించామన్నారు. తాజాగా 9వ వార్డులో బోరు డ్రిల్లింగ్ పనులు చేపట్టడం జరిగిందని, ఇక్కడా నీరు పుష్కలంగా ఉండటంతో స్థానికుల దాహార్తి తీరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చాకలి వెంకటమ్మ, మాజీ ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మదుసూదన్‌రెడ్డి, శివరాములు, రమేష్, డిష్ వెంకటేష్, కావలి తాయప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

వచ్చే ఎన్నికల్లో టీడీపీదే అధికారం

- మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

జడ్చర్ల రూరల్ డిసెంబర్ 31,మనం న్యూస్: జడ్చర్లలోని తంగెళ్లపల్లి తెలుగుదేశం జెండా కార్యక్రమాన్ని టీడీపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని ,ప్రతి గ్రామంలోని కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వవైభవం తేవాలని, ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం వస్తే ప్రతి పేద ప్రజలకు డబల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తానన్న కేసీఆర్ ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆరోపించారు . రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కాని ఆత్మహత్యలు చేసుకున్న ఏ ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబ పరిపాలన కొనసాగుతుందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రగతి భవనాన్ని నిర్మాంచాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టర్ భవనం ఉన్నాక కొత్త భవనం ఎందుకని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో సెక్రటరేట్ భవనం ఉండగా కొత్త భవనం ఎందుకని ఆయన విమర్శించారు. 2019ఎన్నికల్లో జడ్చర్లలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి గ్రామ అధ్యక్షులు భీమన్న, మండల అధ్యక్షులు కరాటే శ్రీను, మాచారం చారి, కైలాష్, సీనియర్ నాయకులు తెలంగాణ బాబు, బాలకృష్ణ, జాగీర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర శేఖర్

ఏకకాలంలో మూడు విడాకులు ఇచ్చుటకు ఇస్లాం బోదనకు వ్యతిరేకం



వేదికపై చిన్నచింతకుంటకు చెందిన వజీర్‌బాబు

చిన్నచింతకుంట డిసెంబర్ 31,మనం న్యూస్: ఏకకాలంలో విడాకులు ఇచ్చుట ఇస్లాం మతానికి వ్యతిరేకమని విడాకులు తీసుకునే హక్కు భార్యభర్తలకు సమానంగా ఉంటుందని, ఖాదియాన్‌లో జరుగుతున్న ప్రపంచ అహ్మదీయ ముస్లిం మహాసభల్లో చిన్నచింతకుంట మండలానికి చెందిన పలువురు ముస్లిం పెద్దలు పాల్గొని నీతి, నిజాయితీతో దానధర్మాలు చేయాలని ప్రతి వ్యక్తి తన సోదరభావంతో అలవర్చుకోవాలని వారు ప్రపంచ మహాసభల్లో తెలియజేశారని వారు తెలియజేశారు. చిన్నచింతకుంటకు చెందిన అహ్మదీయ ముస్లింలు పాల్గొని అందరు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకుంటున్నామని తెలిపారు. వీరిలో వజీర్‌బాబు, అన్వర్, అహ్మద్, సత్తార్, అహ్మతుల్లా, ఖాదర్, మన్సూర్, నాసర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారని తెలియజేశారు.

ప్రొఫెసర్ సుజాతపై అసత్య ఆరోపణలు ఖండిద్దాం

మహబూబ్‌నగర్ టౌన్ డిసెంబర్ 31,మనం న్యూస్: శాతవాహన యూనివర్శిటీలో విద్యార్థులపై ఈ నెల 25న కర్రలతో , రాళ్లతో దాడి చేసిన వారిని, ప్రొపేసర్ సుజాతపై అసత్య ప్రచారాలు, అసభ్యపదజాలాలతో దూషించి దాడి చేయడాన్ని చైతన్య మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం మనుధర్మశాస్త్రాన్ని తగలబెట్టడాన్ని సహించలేని బీజేపీ ,ఏబీవీపీ, బీజేవైఎం, ఆఫీస్ నాయకులు, కార్యకర్తలు వచ్చి విద్యార్థులపై దాడులు చేశారు. అంతే కాకుండా శాతవాహన యూనివర్శిటీలో పని చేస్తున్న సుజాతపై కూడా దాడికి ప్రయత్నించారన్నారు. మనుఅధర్మ శాస్త్రాన్ని తగలెడితే, భారతమాత చిత్రపటాన్ని తగుల పెట్టారని అసత్య తప్పుడు ప్రచారం చేశారు. అంతేకాకుండా ప్రొపేసర్ సుజాతపై ఇంటర్‌నెట్‌లో అశ్లీలంగా వ్రాయడం, అశ్లీలంగా, కులంపేరుతో దూషించి ఆమెపై దాడికి దిగారన్నారు. కావున ఆమెపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టం ప్రకారం శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జైతన్య మహిళా సంఘం నాయకులు మంగమ్మ, కవిత, తెలంగాణ ప్రజాఫ్రంట్ సమన్వయ కర్త బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు .



తెలంగాణ చౌరస్తా దగ్గర నిరసన తెలుపుతున్న మహిళా సంఘం నాయకులు



ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రం అందజేస్తున్న అయ్యప్ప స్వాములు

ఈ నెల 5న మహాపడిపూజ

- ఎమ్మెల్యేను ఆహ్వానించిన స్వాములు

మక్తల్ డిసెంబర్ 31,మనం న్యూస్: మక్తల్ పట్టణంలోని స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 5న జరగనున్న మహాపడిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరుకావాల్సిందిగా కోరుతూ ఆదివారం నాడు అయ్యప్ప స్వాములు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. అశోక్‌గౌడ్, గురుస్వామి ఆద్వర్యంలో జరిగే పడిపూజ కార్యక్రమానికి అఖిల భారత అయ్యప్ప ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్‌దేశ్‌పాండే హాజరవుతున్నారని తెలిపారు. గోపూజ, గణపతి హోమం, కలశస్థాపన, ఊరేగింపుతో పాటు ద్వజారోహణ, మహాపూజ కార్యక్రమాలు ఉంటాయని,స్థానికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని స్వాములు అనిల్ గురుస్వామి శ్రీధర్‌గౌడ్, విష్ణు, శ్రీనివాస్ స్వాములు తదితరులు కోరారు.

వట్టం చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం .

మక్తల్ డిసెంబర్ 31,మనం న్యూస్: మక్తల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర పంక్షన్‌హాల్ యజమాని వట్టం రతన్‌కుమార్ గుప్తా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వట్టం రవికుమార్ చారిటబుల్ ట్రస్ట్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు వట్టం రతన్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ మక్తల్ పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది పంటలన్ని సమృద్ధిగా పండి అందరి జీవితాల్లో కొత్త ఉషస్సులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గతేడాది స్మృతులను మరిచిపోయి, నూతన సంవత్సరాన్ని మరింత ఉత్తేజంతో మొదలుపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, వెంకట్రాములు, ఆనంద్, అనిల్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన

మఖ్తల్ రూరల్ డిసెంబర్ 31,మనం న్యూస్ : మఖ్తల్ మండల పరిదిలోని కర్ని గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాసవిక్లబ్, వనతి క్లబ్ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా సరస్వతి మాత విగ్రహం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ జూలూరి రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆద్యాత్మిక భావనతోనే విద్యార్థుల్లో క్రమ శిక్షణ అలవాటు అవుతుందన్నారు. దైవ చింతన కలిగినప్పుడే విద్యపై మక్కువ ఏర్పడి ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులు గురువును గౌరవించినప్పుడే వారు నిలకడగా జీవితంలో ఎదుగుతారని కొనియాడారు. విద్యార్థులు శ్రద్దలతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వాసవి క్లబ్, వనిత క్లబ్‌ల ద్వారా 40 సరస్వతి మాత విగ్రహాలను ప్రతిష్టిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రదానోపాద్యాయులు మదనమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సరస్వతి విగ్రహం ఏర్పాటు వాసవిక్లబ్,వనిత కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల చదువుల కోసం వాసవి తమ వంతు కృషి చేస్తుందని పేర్కొన్నారు. అలాగే అందరి సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామస్తులు కూడా పాఠశాలకు ఎంతో సహాయం చేస్తున్నారని



సరస్వతి మాతకు పూజలు చేస్తున్న దృశ్యం

తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఆంజనేయులు, ట్రేజరీ కలిమి చెర్ల రమేష్, డిప్యూటి గవర్నర్ దొంత నరహరి నాగరాజు, సుదర్శన్, వనితక్లబ్ అద్యక్షురాలు రేఖ, గ్రామ సర్పంచ్ రాఘవేంద్రగౌడ్, యంపిటిసి రాధదత్తురాం, మాజీ సర్పంచ్ జయప్రకాశ్ ,ఉపాద్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు తోడుగా ఉంటాం

– మండల పార్టీ అధ్యక్షులు పీసీ నాగన్నయాదవ్

మదనాపురం డిసెంబర్ 31,మనం న్యూస్: టీ డీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని టీడీపీ మండల పార్టీ అద్యక్ష, కార్యదర్శులు పీసీ నాగన్నయాదవ్, మహదేవన్‌గౌడ్‌లు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఆదివారం నాడు టీడీపీ కార్యకర్తల వడ్డెర వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచె ందగా సమాచారం తెలుసుకున్న జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి మృతురాలి దహన సంస్కారాల కోసం రూ.5వేలను పంపించగా మృతురాలి కుటుంబాన్ని టీడీపీ నాయకులు పరామర్శించి మృతురాలి కుమారుడు వడ్డె కుర్మన్నకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తను ఆదుకునేందుకు తోడుగా ఉంటామని పార్టీ పరంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని వారుపేర్కొన్నారు. చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలందరికి కూడా తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు వివరించారు. అలాగే పార్టీ కోసం తపించే వారందరూ కూడా ధైర్యంగా ఉండాలని వారిని చంద్రబాబునాయుడు తెదేపా గుర్తిస్తుందన్నారు. పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తల పాత్ర చాలా ముఖ్యమైందని వారు అన్నారు. అలాంటి కార్యకర్తల కోసం తెదేపా ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాసన్నయాదవ్, అజీపాష, నాగషేషు, మహబూబ్ రెడ్డి, రాము లు, మొగిలమ్మ, చిన్నరాములు, శ్రీనివాసులు, కర్ణాకర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మత్స్యకారుల్లో ఆనందం



చేపలను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మదనాపురం డిసెంబర్ 31,మనం న్యూస్:మండల పరిదిలోని సరళాసాగర్ జలాశయంలో ఆదివారం నాడు స్థానిక మత్స్యకారులు వలలు వేసి చేపలు పట్టారు. చేపలు దండిగా పడడంతో పాటు మంచితూకం వస్తుండడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారని టీఆర్ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన టీఆర్ఎస్ నాయకులతో కలిసి జలాశయాన్ని సందర్శించి మత్స్యకారులు పడుతున్న చేపలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం జలాశయంలో ఇరుక్కున్న చేపపిల్లలు సంవత్సరం లోపే పెరిగి ఒక్కో చేప 5కేజీల తూకం వస్తుండడంతో మత్స్యకారులు ఆనంద పడుతున్నారని పేర్కొన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిలో భాగమేనని , టీఆర్ఎస్ ప్రభుత్వంఓ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, ప్రతిపక్షాలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని ఆయన అన్నారు. అన్ని వృత్తుల వారికి తెరాస ప్రభుత్వం కేసిఆర్ అండగా ఉండి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నారని కొనియాడారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి కేసిఆర్ చేస్తుండడంతో ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదన్నారు. ఇప్పటికైనా తెరాస ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు మానుకోవాలని సూచించారు. బంగారు తెలంగాణ సాధించే దిశలో కేసిఆర్ అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఆయనకు తెలంగాణ ప్రజల సహకారం ఎల్లప్పుడు ఉంటుందని, ఆయన బాటలో నడుచుకునేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మినారాయణ, కుర్మన్న, రాములుగౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు భక్తితో మెలగాలి

బాలానగర్ డిసెంబర్ 31,మనం న్యూస్:బాలానగర్ మండల పరిదిలోని చిన్నరేవల్లి గ్రామంలో ఆదివారం నాడు మంత్రి లక్ష్మారెడ్డి చిన్నరేవల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పార్వతీ పర్వమేశ్వరుల కళ్యాణానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావంతో మెలగాలని వారు అన్నారు. దేవాలయంలో అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో భక్తిభావం కలిగి ఉన్నప్పుడే ఏదైనా మంచి జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరుభక్తిభావాన్ని అలపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మరుగుదొడ్ల చెక్కుల పంపిణీ

కోడేరు, డిసెంబర్31, మనంన్యూస్ః మండల పరిధిలోని మైలారం గ్రామంలో సర్పంచ్ వే ణుగోపాల్‌రావు అధ్యక్షతన మరుగుదొడ్లను నిర్మించుకున్న 50 మంది గ్రామస్థులకు ఒక్కొక్కరికి రూ. 6 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా సర్పంచ్ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి మరుగుదొడ్లను స్వఛ్ఛగ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేమ్యానాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

నాగర్ కర్నూల్ రూరల్, డిసెంబర్ 31, మనం న్యూస్ః యువకులు కొన్ని క్షణాల ఆనందం కోసం జీవితకాలం ఆనందం కోల్పోకుండా ఉండాలనినేతాజీ యూత్‌క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున్ అన్నారు. స్థానిక నూతన మార్కెట్ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.ఈ సంధర్భంగా నేతాజీ యూత్‌క్లబ్ గౌరవధ్యక్షుడు తిరుమల్‌యాదవ్ మాట్లాడుతూ ఆదివారంతో 2017 సంవత్సరం ముగియడంతో నేటి నుండి కొత్త సంవత్సరంలో వెళ్ళడమే కాదు కొత్తగా జీవితాన్ని ప్రారంభించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒక్కరి ఒక్కరు నూతన స ంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాము,శేఖర్, నాని, సుధాకర్, గిరి, జంగిటి రాంప్రకాష్, రాజు, వెంకటేష్, లక్కీరాజు చందు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఏఎస్ఐ



నాగర్ కర్నూల్ క్రైమ్, డిసెంబర్ 31, మనం న్యూస్: వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి.రాజయ్యను ఆదివారం ఘనంగా సత్కరించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయలంలో పదవివిరమణ పొందిన రాజయ్యను శాలువాతో ఏఎస్పి జోగుల చెన్నయ్య సత్కరించారు. ఈ సంధర్భంగా ఏఎస్పీ మాటాడుతూ జీవితాంతం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పదవి విరమణ పొందిన రాజయ్యను ప్రభుత్వ వాహ నంలో అతని ఇంటికి పంపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు వెంకట్‌రెడ్డి, పురుషోత్తమ్, ఆర్ఎస్ఐ తిరుపతి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు గుణవర్దన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

ప్రజల ప్రయాణానికి తొలగనున్న కష్టాలు

రూ.2.57 లక్షలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

జడ్పీచైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఇటిక్యాల డిసెంబరు 31 మనం న్యూస్ : ప్రజలకు ప్రయాణంలో కష్టాలు పడుతూ ప్రయాణించడం అంతేకాక, వర్షాకాలంలో ప్రయాణానికి వెంకటాపు రం రోడ్డు వెంట సాతర్ల శివారులో గల కాజ్‌వే బ్రిడ్జిల ద్వారా మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్న తరుణంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై రూ.2.57లక్షలతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం జడ్పీచైర్మన్ బండారి భాస్కర్, అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జడ్పీటీసీ ఖగునాథ్‌రెడ్డి, ఎంపీపీ హన్మంతురెడ్డి, స్థానిక సర్పంచు జయచంద్రారెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంట ప్రయాణించేందుకు ప్రజలకు ఇకనుండి కష్టాలు తొలగిపోతాయని, వర్షాకాల సమయంలో కూడా ప్రయాణానికి ఇబ్బందులు తప్పనున్నాయని వివరించారు. సకాలంలో నాణ్యతతో కూడిన బ్రిడ్జి నిర్మాణం



హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న చైర్మన్, ఎమ్మెల్యే

పనులు పూర్తి చేయాలని సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో సాతర్ల గ్రామ సమీపంలో ఉన్న కాజ్‌వే బ్రిడ్జికి కూడా వర్షాకాలంలో వర్షాలు కురిస్తే రావడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డుపై కూడా బ్రిడ్జి నిర్మాణాన్ని మంజూరు చేసి సాతర్ల గ్రామస్తులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధుల దృష్టికి సర్పంచు జయచంద్రారెడ్డి తీసుకొచ్చారు.

పెద్దదిన్నె వెంకటేశ్వరస్వామి ఆలయంలో జడ్పీచైర్మన్ పూజలు



వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు

ఇటిక్యాల మనం న్యూస్: మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జడ్పీచైర్మన్ బండారి భాస్కర్, జడ్పీటీసీ ఖగునాథ్‌రెడ్డి, ఎంపీపీ హన్మంతురెడ్డిలు ఆలయంలో పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారిని మేళతాలాలతో స్వాగతం పలికి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, స్థానిక సర్పంచు శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచులు నడిపెన్న, రామన్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మెడికల్ షాపు మధు, ఆలయ ధర్మకర్త జయసింహయ్య, అర్చకుడు రవీంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రేమ ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తా

బాలాపూర్, డిసెంబర్ 31,మనంన్యూస్: దేవుని దయ వల్లనే ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కర్మన్‌ఘాట్ న్యూ గాయత్రినగర్‌లోని శారదా లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు కాలనీవాసులు పూర్ణాహుతితో స్వాగతం పలికారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలు అందించానని, దేవుని కృప, ప్రజల ప్రేమతోనే ఈ స్థాయికి ఎదిగానని ఆమె తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంత వరకు తాను ప్రజా సేవ చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కాలనీవాసులు సాంప్రదాయ దుస్తులతో ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి సహస్రనామార్చన, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటయ్య, భూపాల్‌రెడ్డి, నాగేష్, ఇంద్రసేనారెడ్డి, పాల్గొన్నారు.



పాము కాటుతో చనిపోయిన ఆవు



చనిపోయిన ఆవు

కొడంగల్, డిసెంబర్ 31 మనం న్యూస్: పాము కాటుకు ఆవు చనిపోయిన సంఘట న శనివారం రాత్రి మండల పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడి తెలి పిన వివరాల మేరకు మండల పరిధిలోని టేకల్‌కోడ్ గ్రామ మాల హన్మప్పకు చెందిన ఆవు రోజు మాదిరిగా మేత కోసం పొలానికి తీసుకెళ్లగా కొంత సమయం గడిచి న తరువాత ఆవు నోట్లో నుండి నురుగులు రావడం జరిగిందని వాపాయడు.చనిపోయిన ఆవు విలువ రూ.15వేలు ఉంటుందాని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి తనను అదుకోవాలని కొరారు.

లంబాడీల అక్రమ అరెస్టులను తెలంగాణ ప్రభుత్వం ఆపాలి



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గాంధీనాయక్

ఎల్బీనగర్, డిసెంబర్ 31, మనంన్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న లంబాడీల అక్రమ అరెస్టులను ప్రభుత్వం మనుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గాంధీనాయక్ అన్నా రు. ఆదివారం మన్సూరాబాద్‌లో ఏర్పాటుచేసిన రౌండ్‌టేబుల్ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ధర్నాలు, రాస్తోరోకాలు, శాంతి యుతంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటే తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా లంబాడీ సోదరులను అరెస్టు చేస్తుందని అన్నారు. గత రెండు నెలల నుండి ఆదివాసీలు లంబాడీలపై జరుపుతున్న భౌతికదా డులు, హత్యలను ప్రభుత్వం ఇప్పటికైనా ఆపాలని, 2011 జనాభా ప్రకారం 9.36 శాతం రిజర్వేషలను రేపు జరుగ బోయే అసెంబ్లీ సమావేశంలో జీఓ జారీ చేయాలని అదేవిదంగా తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి ప్రత్యేక నిధులు కెటాయించాలని అన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే ఆలోచన ఆదివాసీ లు మానుకోవాలని, గతంలో అన్నదమ్ములా ఉన్నామని ఇకపై అలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హతీరాంనాయక్, శ్రీనివాస్ నాయక్, రాజేష్ నాయక్, కృష్ణానాయక్, మోతీలాల్‌నాయక్, బిక్షపతి నాయక్, చిన్యానాయక్, కోటేశ్వరరావునాయక్ పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యావిధానం కోసమే రాజీలేని పోరాటాలు



మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

తిరుమలగిరి సాగర్ డిసెంబర్ 31, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానాల వ్యకరిపై శాస్త్రీయా విద్యా విధనం కోసం రాజీలేని పోరాటాలు విద్యార్థి సంఘాలు నిర్వహి స్తుందని ఎఐఎస్ఎఫ్ రాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు అన్నారు. శనివారం తిరుమలగిరిలో బీసీ బాలుర వసతి గృహంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కారిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విదానాలను ఎండగ డుతూ విద్యార్థుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని తెలిపారు. రాష్ట్రంలో విద్యా విధానం పూర్తిగా కుంటుబడిదన్నారు. విద్యారంగాని ప్రధాన్యం ఇవ్వకుండా సంక్షేమ పథకాలతో నిధులను దుర్వినియోగం చేయడం సమ జసం కాదన్నారు. వచ్చే నెల 22న హాలియాలో జరిగే డివిజన్ మహాస భలను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో శ్రీకాంత్ నాయక్, బ్రహ్మారెడ్డి, గోపాల్ చారి, సుమన్, శివ, సెద్దా నాయక్, హాతీరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా సభ్యులుగాచౌటుప్పల్ నాయకులు



బూర్గు కృష్ణారెడ్డి, ఎండి పాష

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: సీపీఎం నూతన జిల్లా కమిటీ సభ్యులుగా చౌటుప్పల్ మండలానికి చెందిన నాయ కులు ఎన్ని కయ్యారు. డిసెంబర్ 28 నుంచి 30 వరకు రాయగిరిలో జరిగిన సీపీఎం జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలోని మం దోళ్లగూడెం గ్రామానికి చెంది న బూర్గు కృష్ణారెడ్డి, తుంబాయి గ్రామానికి చెందిన కీసరి నర్సి రెడ్డి, మండల కేంద్రానికి చెందిన ఎండి పాషలను జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చెత్యన్యం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

జనవరిలో జనంలోకి టీమాస్



మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

2018 జనవరిలో జనంలోకి టీమాస్ వెళ్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆరిబండి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీమాస్ తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జనవరి నెలంతా ప్రజల్లోకి వెళ్లి గ్రామాలలో సర్వేలు జరిపి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల సమస్యలను పరిష్కరించాలని జనవరి 11 ,12 తేదీలలో తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొదమగండ్ల నగేష్, మీనయ్య, మధు, నీలా రాంమ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో శుభాకాంక్షలకు ఫ్లెక్సీల ప్రాధాన్యత

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: ఫ్లెక్సీ...ఫ్లెక్సీ.... ఫ్లెక్సీ.... నేటి సమాజంలో ప్రతి విషయంలోను ఫ్లెక్సీల ప్రాధాన్యత పెరిగింది. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, శుభ, అశుభకార్యాలకు అన్నింటికి ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసుకునేందుకు ప్రజాప్రతినిధులకు, యువజన సంఘాల నాయకులు ఫ్లెక్సీలను విరివిగా వాడుతున్నారు. ఇలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ద్వారా తాము అటు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుకునేందుకు, ఇటు తమ వ్యక్తిగత ప్రచారాలకు ఎంతగానో ఉపయోగపడుతు న్నాయి. కాని కొని సందర్భాల్లో ఇవే ఫ్లెక్సీలు వివాదాలకు తెరలేపుతున్నాయి. రాజకీయ నాయకుల మధ్య ఉన్న వర్గపోరును బయట పెడుతున్నాయి. ఒక వర్గానికి చెందిన నాయకుని ఫ్లెక్సీలను మరో వర్గానికి చెందిన కార్యకర్తలు తీసివేయడమో లేదా చింపడమో లాంటి సంఘటనలను చోటు చేసుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. కాగా కొన్ని సందర్భాల్లో ప్రాముఖ్యతను మరిచి ప్రజాప్రతినిధులు ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సభల పై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి విజయవంతం చేశారు. ఇక్కడే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పొరపాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలుగు మహాసభలకు ఎక్కడ కూడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయలేదు. ఆంగ్ల సంవత్సరం భారతీయ సంస్కృతి కాదని, నూతన సంవత్సర వేడుకలను బహిష్క రించాలని ఓ వైపు సోషల్ మీడియాలో సందేశాలు వెలువడుతుంటే మరో వైపు ప్రజాప్రతి నిధులు ఎంతో ఆర్భాటంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంలో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేనప్పటికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగు మహాసభలకు ఎక్కడ కూడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత ప్రచారాలకే కాకుండ ప్రభుత్వాలు చేపట్టే ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు సెతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వెలిసిన ఫ్లెక్సీ

నిరుపయోగంగా పోస్టుమార్టం గది

నడిగూడెం,డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పుత్రిలో పోస్టుమార్టం గది నిరుపయోగంగా ఉంది. చుట్టు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుంది. సుమారు 20 గ్రామాల నుండి నిత్యం ప్రజలు వంద నుండి 150 వరకు రోగులు వస్తుంటారు.ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే పోస్టుమార్టం చేయటానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడ ఆస్పుత్రికి తీసుకవెళ్లి పోస్టుమార్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్ని వసతులు ఉన్నా ప్రజలకు పోస్టుమార్టం గది అందుబాటులో లేకపోవటంతో అనేకమంది దూరప్రాంతాలకి తీసుకవెళ్లి మృతిచెందిన వారిని పోస్టుమార్టం చేయాల్సిన పరిస్థితి ఉన్నా స్థానిక అధికారులుపట్టించుకోకపోవటంతో గది చుట్టూ పిచ్చి మొక్కలతో దాపరిచింది. హాస్పటల్ లేక చుట్టు పక్కల ఉన్న ప్రజలు ఇబ్బంది పడకూడదని ఆస్పుత్రి ప్రాంగ ణాన్ని దానంగా ఇస్తే ప్రజలు పూర్వపు రోజులో (గతంలో)హుజుర్‌నగర్, కోదాడ, మునగాల,చిలుకూరు నుండి అనేక మంది ప్రజలు ఇక్కడికి వస్తూ పోయేవారు. ప్రభుత్వ ఆస్పుత్రికి ఎక్కువ నిధులు కేటాయించి ఎక్స్‌రే,ల్యాబ్ టెక్నికల్ ఆర్థోపె డిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని కోరా రు.డాక్టర్లను సమకూరిస్తే దూరపు ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదని స్థానిక మండల ప్రజలు వేడుకుంటున్నారు.ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ వారు అధిక నిధులు కేటాయించి, ఆస్పుత్రి అభివృద్ధి తోడ్పడాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



పోస్టుమార్టం గది చుట్టూ పిచ్చి మొక్కలు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని ఆదివారం పోలీసులు గుర్తించిన సంఘటన చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జిల్లేడుచెల్క గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించారు. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని ఏసీపీ శ్రీరామోజు రమేష్, సీఐ నవీన్ కుమార్‌లు పరిశీలించారు. కేసు వివరాలను త్వరలో వెల్లడిస్తామని సీఐ నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకోసం పనిచేసేది కమ్యూనిష్టులు

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తులు మరణిస్తే వారు ప్రజల యొక్క మనస్సులో చిరస్థాయిగా నిలిచి పోతారని,ప్రజల కోసం పని చేసే నిజమైన కమ్యూని ష్టులని కుక్కడపు ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపియం మాజీ పట్టణ కార్యదర్శి కర్ణకోటి శివాజి రెండవ వర్ధంతి సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ము త్యాలు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో సిపి యం పార్టీ నిర్మాణం చేయటంలో ప్రముఖపాత్ర వహించి, పార్టీని బలోపేతం చేసి,కృషిచేశారని ఆయన తెలిపారు.ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలలో అలుపెరగని పోరాటం చేసి,ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని నిలిచిపోయారు.శివాజి కుటుంబాని సిపియం పార్టీ ప్రగాడ,సానుబూతి ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ బీమయ్య,ఆర్.లక్ష్మమ్మ,దాసరి శ్రీనివాస్,కే నవీన్, కె వెంకన్న వీరబాబు,దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



శివాజి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సిపియం నాయకులు

జిల్లా చెస్ ఛాంపియన్‌గా ఉత్తం నరేష్

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్: ఈరోజు స్థానిక రామన్ కాన్వెప్ట్ స్కూల్‌లో జరిగిన అండర్-15 బాలల చెస్‌పోటీల్లో కోదాడకు చెందిన ఉత్తం నరేష్ చాంపియన్ షిప్ సాధించా రు. జిల్లా చెస్ అసోసియేషన్, రూపా బైప్ వారి ఆధ్వర్యంలో జరిగిన పోటీకి విజేతలకు అసోసి యేషన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చెస్ మేధస్సును పెంపొందిస్తుందని, ఓపిక అలవాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, చంద్రశేఖర్, మురళీ, లింగారెడ్డి, రవి, చిత్ర తదితరులు పాల్గొన్నారు.



ఉత్తం నరేష్‌కు బహుమతులు అందజేస్తున్న పెద్దిరెడ్డి గణేష్

మన్ననూర్ పిటిజీ హాస్టల్ విద్యార్థులచే వెట్టిచాకిరి

- అక్కడ విద్యార్థులే వర్కర్లుగా మారిన వైనం
- పట్టించుకోని ప్రిన్సిపాల్
- క్రీడలకు దూరం అవుతున్న గిరిజన విద్యార్థులు
- సెలవుదినాల్లో ఉపాధ్యాయుల ఊసే కనబడదు


పిటిజి విద్యార్థులే వర్కర్లుగా పనిచేస్తుంన్న దృశ్యం.


అచ్చంపేట, డిసెంబర్ 31, మనం న్యూస్: బడిపిల్లలు బడిలో చదువుకుంటే అక్షర జ్ఞానం పేరుగడంతో పాటు మంచి ప్రమోజకులుగా ఎదుగుతారనె ధృడ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ అందుకు భిన్నంగా ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల కడుపులు మడుస్తుంన్న సంఘటనాలు చోటుచేసుకున్నాయి. అచ్చంపేట నిమోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామం పిటిజి హాస్టల్ విద్యార్థులచే వెట్టిచాకిరి చేయించుకుంటు, రోజు వారిగా విద్యార్థులను వర్కర్లుగా మారుస్తున్నారు. పిటిజి హాస్టల్‌లో నూటికి నూరు శాతం చెంచు, లంబడ గిరిజన విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారు. సెలవు దినాల్లో ఉపాధ్యాయుల ఊసే కనబడదని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గతవారం రోజుల క్రితం ఒక ఉద్యోగి హాస్టల్‌కు సంబంధించిన పైప్‌లైన్ పనులను దగ్గరుండి విద్యార్థులచే పనులు చెయిం చాడు. ఇలా గుట్టు చప్పుడుకాకుండ విద్యార్థులచె పనులు చేయించుకుటుంన్నరని విమర్శకులు అటుంన్నారు. స్కూల్ సమయంలో విద్యార్థులు చెట్లు,గుట్టల వేంట తిరు గుతున్నరంటే ఉపాధ్యాయుల నిర్లక్ష్యనికి నిదర్శనం అని చెప్ప వచ్చు. సంబందిత ఐటిడిఏ కార్యాలయం మన్ననూర్‌లో ఉన్నప్పటికి హస్టల్ విద్యార్థుల సమస్యలను తెలుసుకొనెందుకు ఉన్నత అధికారి నిర్లక్ష్యం వెనుక మతులాబు ఎమిటని మలువురు చర్చించు కుటుంన్నారు.

గిరిజన విద్యార్థులకు ఆట,పాట దూరంఅవుతున్న వైనం...

విద్యతో పాటు విద్యార్థులు ఆట,పాటలతో ముందుకు వెల్లేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఉదయం,సాయత్రం వ్యయమంతో పాటు విద్యార్థులకు క్రీడాలు నేర్పించవలసి ఉంది. ఇక్కడ నెలలో రెండు,మూడు సార్లు మాత్రమే వచ్చి క్రీడాల్లో పాల్గొంటున్నారని విద్యార్థులు వాపోతున్నా రు. గిరిజన విద్యార్థులకు ఆట,పాట దూరం అవుతు న్నారు. కనిసం విద్యార్థులు ఆటలు ఆడుదామ నుకుంటే క్రీగాలకు సంబంధించినవి కూడ విద్యార్థు లకు చేరాడం లేదు. ఆట సమాగ్రి లేక బట్టసోగు లతో నేట్టులగా చేసుకోని ఆటలాడుతున్నారు. ఇప్పటికైనా గిరిజన విధ్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆట సమాగ్రి అందుబాటులో ఉంచి విధులకు ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించి హాజారు అమ్యే విదంగా చూడలని పలువురు కోరుచున్నారు.


ఆట సామాగ్రి లేక బట్టపోగులతో ఆటలడుతున్న గిరిజన విద్యార్థులు.


పైప్‌లైన్ పనులను దగ్గరుండి పనులు చేయిస్తున్న ఒక ఉద్యోగి.


మన్ననూర్ పిటిజి హస్టల్ వంటగదిలో నూడిల్స్‌ను అరబెడుతున్న విద్యార్థులు.

కన్నుల పండుగగా సాగిన రథోత్సవం

ఇటిక్యాల డిసెంబరు 31 మనం న్యూస్ : మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురష్కరించుకుని శనివారం రాత్రి 12 గంటల నుండి సోమవారం తెల్లవారుజాము వరకు స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఆలయం చుట్టూ రథోత్సవాన్ని గ్రామస్తులు లాగుతూ స్వామివారి భక్తిని చాటుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా రథోత్సవం శనివారం రాత్రి కన్నుల పండుగగా కొనసాగడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి ఆలయం చుట్టూ భక్తులు లాగుతూ స్వామివారి నామస్మరణం చేశారు. ఆదివారం పారువేట కార్యక్రమం కొనసాగడంతో జాతరలో చుట్టు పక్కల ప్రాంతాల నుండి వచ్చిన వారు తీపి పదార్థాలను విక్రించేందుకు తరలివచ్చారు. దీంతో పెద్దదిన్నెలో జాతర సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జయసింహాయ్య, అర్చకులు రవీంద్రస్వామి తదితరుల ఆధ్వర్యంలో రథోత్సవం కొనసాగింది.


పెద్దదిన్నెలో స్వామివారి రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గువ్వలబాల్‌రాజు


కందిపంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

బల్మూర్, డిసెంబర్ 31, మనం న్యూస్ : రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ద్యేయమని దళారి వ్యవస్తను రూపుమాపేందుకు రైతులకు అందుబాటులో ఉండేందుకు పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు అన్నారు. ఆదివారం మండలంలోని కొండనాగుల సింగిల్ విండో కార్యాలయంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత సంవత్సరం చివరిరోజు వీడ్కోలు తెలుపుతూ వీడ్కోలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు నియోజకవర్గం ప్రజలకు తెలియజేశారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించేందుకు మొక్కజొన్న కందులు, వరి, కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నార. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రైతు పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. రైతేరాజు అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు పోతుందని ఇందుకు ముఖ్యమంత్రి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. కొండనాగుల సింగిల్ విండోలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న పంట కొనుగోలు ద్వారా రైతులకు 8కోట్లు రూపాయలు వారి వారి ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు.దళారి వ్యవస్థను పూర్తిగా రూపు మాపేందుకు ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా సౌకార్యలు కల్పిస్తుందన్నారు. రైతులకు వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరాకు 4వేల రూపాయలుగా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. రైతులకు వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరాకు 4వేల రూపాయల చొప్పున రెండు పంటలకు అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయం పైన రైతులకు పూర్తిగా ఆత్మవిశ్వాసం పెంచేందుకు పనిచేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం యంత్రాగం మొత్తం కేంద్రికృతమై పనిచేస్తుందన్నారు. రైతులకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా 24గంటలు కరెంటు సరఫరా చేస్తున్న గనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈకార్యక్రమంలో డీసీఓ శ్రీరాం, మార్కెట్ డీఎం జాన్‌సుధాకర్, సబ్‌డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కరుణాకర్‌రావు, జడ్‌పిటీసి దర్మానాయక్, సింగిల్ విండో చైర్మెన్ చంద్రమోహన్ సీఈఓ రాజవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్కారెడ్డి, సర్పంచులు సెలమ్మ, రామన్‌గౌడ్, శివశంకర్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్



ఇటిక్యాల డిసెంబరు 31 మనం న్యూస్ : 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం రోజు మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు యుగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వీరికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోవడం లేదని, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త, ప్రతి ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సోలన్న, రాజు, మద్దిలేటి, లక్ష్మన్న వీరితో పాటు మరో 50మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

పెద్దదిన్నెలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే...

మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురష్కరించుకుని స్థానిక కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ గ్రామానికి చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సభ్యులు జయసింహా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు మేళతాలాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు. అంతేకాక ఎమ్మెల్యే నిధులు సీడీపీ నిధులతో గ్రామానికి తాగునీటి బోరు, రెండు ట్యాంకుల నిర్మాణానికి రూ.2క్షలతో చేపట్టిన పనులను ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మినారాయణరెడ్డి, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహాయాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి రవి, వావివాల రంగారెడ్డి, అనంతారెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణ తప్పతున్న వసతి గృహ విద్యార్థులు

- భోజనశాల భవనం ఉన్నా ఆరుబయటే విద్యార్థులకు వడ్డించడం
- నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా మూత్రశాలలు, మరుగుదొడ్లు


క్రమశిక్షణ లేకుండా తిరుగుతున్న విద్యార్థులు


అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లు

చిన్నంబావి, డిసెంబర్ 31,మనంన్యూస్: మండలంలోని ఉన్న ఒక సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహంలో ఎస్సీ హాస్టల్‌లోని విద్యార్థులు పూర్తి స్థాయిలో క్రమశిక్షణకు లోనవుతున్నారు. భోజనశాల కోసం నిర్మించిన భవన నిర్మాణం ఎస్సీ కార్పోరేషన్ నిధులు లేకపోవడంతో మూడు సంవత్సరాల నుండి అసంపూర్తిగా భవన నిర్మాణం ఆగిపోయింది. హాస్టల్‌లో నిర్మించిన మూత్రశాలలు కూడా నిరుపయోగంగానే ఉన్నాయి. విద్యార్థులు ఆరుబయటనే స్నానాలు, మలవిసర్జనకు పాల్పడుతున్నారు. వ్యాయామం ఒక్క రోజు కూడా వ్యాయామం లేదు, స్టడీ అవర్స్ లేదు. వార్డెన్లు వారానికి నాలుగు రోజులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కుక్కర్లు పని చేయకున్న అధనంగా ప్రయివేట్ కుక్కర్లను నియమించుకొని వంటలు చేయిస్తున్నారు. విద్యార్థులకు పూర్తిగా క్రమశిక్షణ అపరిశుభ్రత ఎక్కువైంది. పరిశుభ్రత లేని చోట భోజనం వడ్డించి తినమంటున్నారు. విద్యార్థులు కూడా వసతి గృహాల్లో ఇలాగే ఉంటుందెమోనని అదే పద్దతిలో భోజనాలు కొనసాగిస్తున్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల క్షేమం కోరి ప్రభుత్వం విచ్చలవిడిగా నిధులు ఖర్చు చేస్తున్న సిబ్బంది దుర్వినియోగ పరుస్తున్నారు. జెండా వందనాలు వచ్చినప్పుడే మాత్రమే వసతి గృహాల్లో విద్యార్థులు క్రమశిక్షణగా కనపడుతున్నారు. మిగితా సమయాల్లో క్రమశిక్షణ పూర్తిగా లోపించినట్లు అగుపిస్తుంది. ఇలాంటి విషయాలు సాంఘీక సంక్షేమ అధికారులకు కనిపించడం లేదు. చిన్న జిల్లాలతో పరిపాలన సౌలభ్యంగా ఉంటుందనుకున్న తెలంగాణ ప్రభుత్వంలో అధికారుల పర్యవేక్షణలు కరువయ్యాయి. పాలన కుంటుపడుతున్నట్లు అనిపిస్తుంది. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు బలోపెతం చేస్తామన్న ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో వెనుకడుగు వేస్తున్నట్లు కనిపిస్తుంది. వసతి గృహాల్లో విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని బాగుపడుతారని తల్లిదండ్రులు చేర్పిస్తే క్రమశిక్షణ పూర్తిగా నశిస్తున్నట్లు కనిపిస్తుంది. విద్యార్థులకు సరైన భోజనశాలలు అపరిశుభ్రత లేకుండా భోజనశాల భవనాన్ని పూర్తి చేస్తే బాగుంటుందని విద్యార్థులు కోరుకుంటున్నారు.

ఘనంగా అనిరుద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బాలానగర్ డిసెంబర్ 31,మనం న్యూస్: బాలానగర్, రాజాపూర్ మండల కేంద్రాలతో పాటు మండల పరిదిలోని గౌతాపూర్, మోతిఘనపూర్, సూరారం, ఉడిత్యాల, నందారం, కేతిరెడ్డిపల్లి, రాజాపూర్, కుచోరకల్, చిన్నరేవల్లి, పెద్దరేవల్లి తదితరల గ్రామాలలో జనంపల్లి అనిరుద్‌రెడ్డి జన్మదిన వేడుకలు అనిరుద్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిరుద్‌రెడ్డి యువసేన సభ్యులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయూరారోగ్యాలతో పాటు,మున్ముందు ఉన్నత లక్షా ్యలను సాధించాలని వారు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఏ ఒక్క రాజకీయ నాయకుడు చేయని పనులు అనిరుద్‌రెడ్డి చేస్తున్నాడని అనిరుద్‌రెడ్డి యువసేన సభ్యులు తెలిపారు. రాజాపూర్ మండల పరిదిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో అనిరుద్‌రెడ్డి నివాసం వద్ద అనిరుద్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానుల మధ్యలో జనంపల్లి అనురుద్‌రెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు యువసేన సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనంపల్లి అనురుద్‌రెడ్డి యువసేన సభ్యులు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలోని స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యువసేన సభ్యులు తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజలకు తాగునీటికి తన స్వంత డబ్బుల తో అనురుద్‌రెడ్డి బోర్లు వేయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. అలాగే ఎంతో మంది పేదలకు ఆర్థికంగా సాయం చేసిన ఘనత అనురుద్‌రెడ్డికే దక్కుతుందని వారు తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా జనంపల్లి అనిరుద్‌రెడ్డి యువసేన ఆద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జనంపల్లి అనిరుద్‌రెడ్డి మున్ముందు మరింత ఉన్న స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి అనురుద్‌రెడ్డి యువసేన సభ్యులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లు రవి ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన తెలిపారు.


జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మల్లురవి


పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్చంపేట, డిసెంబర్ 31, మనంన్యూస్: అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం అచ్చంపేట ఇన్స్‌ఫెక్షన్ బంగ్లాలో పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిచ్యా నాయక్ సమక్షంలో పిఆర్‌టియు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తుందన్నారు. కొత్త గురుకులాల స్థానంలో ఉన్నత పాఠశాలలను రె సిడెన్సియల్ స్కూల్స్‌గా మార్చాలని జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్విస్‌లకు సంబంధించిన విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ క్రమంలో జీవోలను విడుదల చేయాలని పర్యావేక్షక పోస్టులను, లెక్చరర్లను అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యాక్రమంలో విజయ్‌కుమార్, నర్సింహ్మారెడ్డి, రాజశేఖర్‌రావు, శ్రీనివాసులు, అజ్మతుల్లా, వెంకట్‌రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


పీఆర్‌టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు

మనం మార్గం

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1. **కిందివాటిలో ట్రపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?**
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. **హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?**
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. **కిందివాటిలో సరికాని జత ఏది?**
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక

4. **నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?**
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూభాయ్

5. **పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?**
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. **జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?**
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. **దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?**
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. **దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?**
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. **పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?**
1) గురుశిఖార్ 2) అనైముడి
3) సారమతి 4) దూప్‌గఢ్

10. **అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?**
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. **పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?**
1) ఆరావళి పర్వతాలు - గురుశిఖార్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారమతి

12. **సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?**
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. **గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?**
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. **కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?**
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. **వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?**
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. **సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?**
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. **మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?**
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. **రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?**
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. **భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?**
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. **క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?**
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. **పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?**
1) మహాదేవ్ కొండలు
2) కైమూర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు

22. **పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?**
1) కార్డమమ్ 2) షవరాయ్
3) పళని 4) నీలగిరి

23. **మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?**
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. **భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?**
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. **షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. **హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?**
1) పూర్వ కేంబ్రియన్
2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. **ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?**
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. **జతపరచండి**

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. **దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?**
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళి పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. **థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?**
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. **కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?**
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. **కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?**
1) బాబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. **కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?**
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. **గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?**
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. **భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జెరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?**
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. **తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?**
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖోండాలైట్, షిస్ట్
4) ఖోండాలైట్, చార్నోకైట్

37. **కిందివాటిలో సరికాని జత ఏది?**
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. **కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?**
1) జువ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. **కేరళలోని తీరాన్ని ఏమంటారు?**
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. **అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?**
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. **ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?**
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. **మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?**
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. **లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?**
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. **దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?**
1) థల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, పెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. **మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?**
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌దానా

46. **మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?**
1) కొర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. **కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?**
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. **కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?**
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. **నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?**
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. **బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?**
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. **యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. **పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?**
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు

బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- కోర్సులు: బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?

1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరాంటో 4) దుబాయ్
3. 2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) వృందా మదన్
8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి
16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మీనియా 4) మారిషస్
21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
    1) 31 2) 41 3) 33 4) 43
24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొచ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
    1) థియో ఎప్‌స్టీన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్
27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్
28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4; 5) 2; 6) 3; 7) 1; 8) 4; 9) 2; 10) 3; 11) 4; 12) 2; 13) 2; 14) 4; 15) 3; 16) 2; 17) 1; 18) 3; 19) 2; 20) 4; 21) 1; 22) 2; 23) 3; 24) 4; 25) 4; 26) 1; 27) 2; 28) 4; 29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

ప్రైవేట్ టీచర్స్ ఫోరం మండల అధ్యక్షుడిగా సోమయ్య



సోమయ్యకు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్31మనంన్యూస్ : తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం మండల అధ్యక్షునిగా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుంభం సోమయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కె. జగన్, ఉపాధ్యాక్షులుగా మోదాల సెద్దులు, డి. శ్రీను, కోశాధికారిగా కె. వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా ఎం. అశోక్, శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి నియామకపు పత్రాన్ని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాయి, అలీ, రాంమ్మూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు జి. లింగమూర్తి, పులిజాల వేణుగోపాల్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి, డిసెంబర్ 31, మనం న్యూస్ః కామ్రేడ్ మారోజు వీరన్న 56వ జయంతి జనవరి 1వ తేదీని పురస్కరించుకోని ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సిపియుయస్ఐ నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సిపియుయస్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మారోజు వీరన్న జయంతి స్పూర్తితో రాజ్యాధికారం కోసం ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కడెం లింగయ్య, మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య,అంజయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉచిత ఉద్యోగ ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః అక్షర ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఉచిత ఉద్యోగ, ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ శిక్షణ పేద, బీద నిరుద్యోగ యువతకు వరం లాటిందన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి శిక్షణ పూర్తిచేసి ఉద్యోగంలో స్థిరపడాలని కోరారు. అనవసర ఆలోచనలతో కాలయాపన చేసి, వాట్సాఫ్, ఫేస్‌బుక్‌లతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. సామాజిక సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను, ఐసిఐసిఐ అకాడమిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్ష,కార్యదర్శులు కాకి రాంరెడ్డి, నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌ను విమర్శించేస్థాయి మంత్రికి లేదు

నడిగూడెం,డిసెంబర్ 31 మనంన్యూస్ ః కాంగ్రేస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి జగదీశ్వరెడ్డికి లేదని మండల పార్టీ అధ్యక్షులు దేవబత్తిని వెంకటనర్సయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మా టాడుతూ మొన్న మంత్రి చేసిన వాఖ్యలు అకస్పదం అని ఉత్తమ్ మం త్రిగా ఉన్నప్పుడు అనేక ఎత్తిపోతుల పథకాలను రైతులకు అందించారని నేడు మంత్రి జిల్లాగా ఏమి చేశారో చెప్పాలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్‌పార్టీని విమర్శిస్తే రాబోయే ఎన్నికలో టిఆర్ఎస్‌పార్టీ గల్లంతు కావటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు దున్నా శ్రీనువర్కింగ్ ప్రెసెండెంట్ రాజేశ్, తదితరులు ఉన్నారు.

అక్రమాలకు అడ్డాగా మారిన మద్యం దుకాణం

- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

చింతలపాలెం, డిశంబర్31 మనం న్యూస్ః మండ ల పరిధిలోని దొండపాడు గ్రామంలో గల మద్య దుకాణం అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారింది. ఈ దుకాణంలో మందుబాబులకు, బెల్ట్‌షాపులకు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఎంఆర్‌పీ ధరల కంటే వందకు రూ.15, రూ.20 వరకు బెల్ట్‌షాపుకు అమ్ముతూ అధిక ఆదాయం పొందుతూ గ్రామంలో, చుట్టు పక్కల ప్రాంతముల మందు బాబుల నుంచి అధిక ంగా వసూలు చేయుచున్నారు. ఈ మద్యం దుకాణం సరాసరి సంవత్సరం ఆదాయం సుమారు రూ. కోటి యాభై లక్షల నుంచి రూ.2కోట్ల వరకు అక్రమ ఆదాయం పొందు తున్నారు. ఈ వ్యాపారానికి ఎక్సైజ్ అధికారులు అండదండలతో నిర్వహిస్తుండటంతో గ్రామస్తులు, ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించిన, ఆధారాలు చూపించిన, ఎటువంటి స్పందన తెలియ పరచక పోవడమే కాక మీరు దరఖాస్తు పెట్టినంత మాత్రాన మేము చర్య తీసుకోవాలని నిబంధనలు ఏమీలేవని ఎక్సైజ్ అధికారులు చెప్పడం విశేషం. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ దుకాణాదారులకు మద్దతుగా నిలబడిన ఎక్సైజ్ అధికారులు, ఇటీవల కాలంలో పలుమార్లు ఈ దుకాణంపై అక్రమాలపై వైస్ ఎంపీపీ మధిర సత్యనారాయణ, చింత్రి యాల రవీంద్ర, నన్నెపంగు సత్యం, ఎంపీటీ సీ పుల్లారెడ్డిలు కలసి అధికారులకు, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదని తెలిపారు.

గ్రీన్‌క్లబ్ 2018 క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గ్రీన్‌క్లబ్ సభ్యులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః పర్యావరణ పరిరక్షణపై సమాజంలో చైతన్యం తీసుకు రావడానికి బావి తరాలైన విద్యార్థిని, విద్యార్థులో అవగాహన కల్పించడం కోసం సంవత్సరంలోని పర్వదినాలను ఒకవైపు, పర్యావరణ ప్రాముక్యతను తెలిపే దినోత్సవాలను ఒక వైపు ముద్రించి స్థానిక మణిడెంటల్ హస్పిటల్ నందు అధ్యక్షుడు ముప్పరపు నరేందర్‌కుమార్ ప్రాజెక్టు చైర్మన్ డాక్టర్. తోట కిరణ్, మీలా మహాదేవ్, గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి మోరిశెట్టి యోగి, కోశాధికారి వుప్పల శ్రవణ్, పిఆర్ఓ ముప్పారపు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బహురోజు ఉపేంద్రచారి, భాస్కరాచారి, తలమళ్ల హుస్సేన్, ఆలేఖ్య, శ్రీనివాసరెడ్డి, కృష్ణమూర్తి, హేమ, రజని, సువర్ణ, పద్మ, తోట సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

జాజిరెడ్డిగూడెం,డిసెంబర్31మనం న్యూస్:సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి గా బుషిగంపల జానయ్య గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు కొరకై ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మదిక్షలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కోరారు. 25 నుంచి 30ఏళ్ళు ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన వారికి పదవీ విరమణఅనంతరంవారికి, వారికుటుంబాలను భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలు తమ భాద్యతలన మరిచి సీపీఎస్‌ను తేవడం శోచనీయమన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ఎం. నవీన్‌కుమార్, పి. గణేష్, వరుణ్, ఎన్. సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న శంకరమ్మ

హుజూర్‌నగర్, డిశంబర్31 మనంన్యూస్ః ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును యర్రారం గ్రామానికి చెందిన శంభయ్యకు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జి కాసోజు శంకరమ్మ ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి శంభయ్య వెన్నపూస ఇబ్బందితో బాధపడుతుండగా ఆపరేషన్‌కు అవసరమగు ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైనట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వీరంరెడ్డి శంభిరెడ్డి, వీరస్వామి, అచ్చయ్య, రామాంజనేయులు, శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వర్లు, జింకల భాస్కర్‌లు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః సూర్యాపేట వాసవిక్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 23వ అధ్యక్షునిగా పబ్బతి ప్రవీణ్‌కుమార్, సెక్రటరీగా బిక్కుమళ్ల నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా బచ్చు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికలకు సహకరించినశింగిరికొండ రవీందర్, బండారు సత్యనారాయణ, తోట శ్యాంప్రసాద్‌లకుసూర్యాపేట వాసవీక్లబ్ సభ్యులందరికి నూతన కార్యవర్గంగా కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ ముద్ర రుణాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న అజీజ్‌పాషా

హుజూర్‌నగర్, డిశంబర్31 మనంన్యూస్ః అర్హులైన చిరువ్యాపారులందరికి ముద్ర రుణాలను ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ ఎం.డి అజీజ్‌పాషా అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముద్ర రుణాలు ఇస్తామని చెప్పినప్పటికి అవి ఆచరణలో అమలుకావడం లేదన్నారు. బ్యాంకు షరతులు లేకుండా చిరువ్యాపారస్తులకు, నిరుద్యోగులకు నేరుగా రుణాలందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్.కె మన్సూర్‌అలీ, చింత్రియాల నాగయ్య, మందా వెంకటేశ్వర్లు, ముశం సత్యానారాయణ, కస్తాల ముత్తయ్య, రెడపంగు వెంకటేశ్వర్లు, జాల గురవయ్య, కస్తాల శ్రావణ్, ముక్కంటి, ఆయూబ్, పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన నాయకుడు ఆరిబండి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్, డిశంబర్31 మనం న్యూస్ః ఆదర్శవంతమైన నాయకుడు ఆరిబండి లక్ష్మీనారాయణ అని స్వాతంత్ర్య సమర యోధుడు దొడ్డా పద్మ,దొడ్డా నారాయణరావులు అన్నారు. ఆదివారం ఆరిబండి లక్ష్మీనారాయణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆరిబండి లక్ష్మీనారాయణ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నిర్వహించిన పాత్ర మిర్యాలగూడ శాసనసభ్యులుగా చేసిన ప్రజాసేవ నేటి తరం నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌దిన్నె సర్పంచ్ సుంకరి క్రాంతికుమార్, సీపీఎం నాయకులు వట్టికూటి జంగమయ్య, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అమరగాని క్రిష్ణ.

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : స్థానిక శనగల రాధాక్రిష్ణ మానసిక వికలాంగుల స్వచ్ఛంద సేవా సంస్థలో బిసి విద్యార్థి సంఘ జిల్లా కన్వినర్ అమరగాని క్రిష్ణ కుమార్తె సంజన 9వ పుట్టినరోజును పురస్కరించుకొని దివ్యాంగులకు అన్నదానం పండ్లు,పాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కరోజు దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మాకు చాలా సంతృప్తిగా ఉందని ఆయన అన్నారు.రాబోయే పుట్టినరోజులు ఇదే ఆశ్రమంలో జరుపుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

సావిత్రిబాయి పూలే రాష్ట్ర అవార్డుకు కొల్లు రామతులసి ఎంపిక



రామతులసి (ఫైల్ ఫోటో)

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : ప్రాథమిక పాఠశాల అనంతగిరి నందు స్కూల్ అసిస్టెంట్‌గా (జీవశాస్త్రం) పనిచేస్తున్న కొల్లు రామతులసికి,ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వర్లుకి,కస్తూరిబాయిపూలే రాష్ట్ర అవార్డుకు ఎంపికైనట్లు తెలియపర్చారు. నూతన సంవత్సరం జనవరి 3న హన్మకొండ టౌన్‌లో అంబేద్కర్ భవన్ ఆడిటోరియంలో జరుగు కార్యక్రమంలో అవార్డును ప్రధాన చేస్తారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి,విద్యాశాఖామంత్రి కడియం శ్రీహరి,బిసి సంక్షేమసంఘ నాయకులు ఆర్ క్రిష్ణయ్య హాజరు కానున్నారు.కొల్లు రామతులసి, మేళ్లచెర్వు, కోదాడ, నల్లబం డగూడెం,మునగాలలో26 సంవత్సరాలు ఉపాధ్యాయరాలునిగా పనిచేశారు. ఈమె విద్యాభివృద్ధి సామాజిక సేవ,హరితహారం,అక్షరాస్యతలో విశేషకృషి చేసిందని తెలిపారు.

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



వివరాలు అడిగితెలుసుకుంటున్న స్పెషల్ అధికారి రవి

తిరుమలగిరి సాగర్ డిసెంబర్ 31, మనం న్యూస్ : గ్రామాలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల స్పెషల్ అధికారి జి. రవి అన్నారు. శనివారం తిరుమలగిరి మండల పరిధిలోని రంగుండ్ల గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై గ్రామ ప్రజల సమస్యలును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలో పరిసరాల పరిశుభ్రతను పాటించునపుడే అనారోగ్యాలకు బారినపడకుండా ఉంటారని తెలిపారు. శీతాకాలంలో వాతవరణ మార్పు వలన విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. త్వరలో గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు భగవాన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

1998 డిఎస్సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగం కల్పించాలి



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న డిఎస్సి క్వాలిఫైడ్ అభ్యర్థులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః 1998 డిఎస్సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగం కల్పించాలని 1998డిఎస్సి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, డిమాండ్‌చేశారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తప్పక టీచర్ పోస్టులను ఇచ్చి ఆదుకుంటారని ధృడ విశ్వాసంతో ఉన్న ప్పటికి తీవ్ర జాప్యం చేశార నే కారణంతో పలువురు డిఎస్సి క్వాలిఫైడ్ అభ్యర్థులు మానసిక సంఘర్షనకు గురై గుండెపోటుతో చనిపోయారని అన్ని రాజకీయ పక్షాలు 98డిఎస్సి క్వాలిఫైడ్ టీచర్లలను ఉద్యోగులుగా ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరాయన్నారు. సచివాలయం, మంత్రుల క్యాటర్స్ చుట్టూ చెప్పులు అరిగేలా తీరుగుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ఎంపీలకు వినతిపత్రాలు ఇచ్చి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. 2018లోనైన ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘురామరాజు, కార్యదర్శి ప్రసాద్ రావు, లక్ష్మణ్‌రావు, కుమార్‌గౌడ్,దంతాల రాంబాబు, జి. లక్ష్మయ్య, మున్నయ్య, రామచంద్రయ్య, మిట్టకోల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఇంద్రశేఖర్‌రెడ్డి, మద్యల శ్రీనివాస్, రమణ, అమృతారెడ్డి, కొండా శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



మిమిక్రీ ప్రదర్శన ను ఇస్తున్న దృశ్యం

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్31మనంన్యూస్: విద్యార్థులు పట్టదలతో చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని మహాత్మాగాంధీ జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ. మల్లయ్య కోరారు. ఆదివారం ఆపాఠశాల విద్యార్థులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వనభోజనాలకు వెళ్లారు. ఈసందర్భంగా మిమిక్రీ మాంత్రికుడు వజ్జ ఉపేందర్ మిమిక్రీ ప్రదర్శన ఇచ్చారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, వీరయ్య, మురళీ, సరిత, సాయి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, మంత్రి, చిత్రపటాలకు పాలాభిషేకం




సీఎం మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల వివాహ పోత్సహకము రూ.50వేల నుండి రూ.1లక్ష వరకు పెంచడం పట్ల ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిఎం కెసిఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల చిత్రపటాలకు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమతి జిల్లా అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం కూడా దివ్యాంగులను పట్టించుకోలేదన్నారు. బంగారు తెలంగాణ సాధనలో దివ్యాంగులను కూడా భాగస్వామ్యం చేసి వారి అభివృద్ధికి బాటలువేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొంగల మధు, నేంద్ర మల్లారెడ్డి, పతాని ప్రభాకర్, కరుణాకర్, నాగరాజు, శంకర్, రమేష్, రాజశేఖర్, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయినపల్లి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఉద్యోగ సాధన పోరాట యాత్ర ఆదివారం సూర్యాపేటకే చేరుకున్న సందర్భంగా స్థానిక 60ఫీట్స్ రోడ్డులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి రాము మాట్లాడుతూ కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం లక్షలాదిగా నియామకాలు చేయడుతుందని ఆశించి ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేసి, కోచింగులు పూర్తిచేసుకొని రేయింబవళ్లు నిరీక్షిస్తున్న లక్షలాది మంది నిరుద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ప్రాణాలు అర్పించిన యువకులు నేడు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రైవేటరంగంలో కూడా ఉద్యోగాలు తగ్గిపోతూ నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపో తుందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏ నాయ కుడు గద్దెక్కినా బలమైన విద్యార్థి, యువజన ఉద్యమాల ద్వారా మాత్రమే ఉద్యోగాలు సాధించుకోగలం కాబట్టి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేయాలని, అందరికి ఉద్యోగాలు కల్పించాలని, అంతవరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సందీప్, నర్సింహ్మారావు, రాము, మధు, శ్రీకాంత్, నాగరాజు, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ఛైర్మన్ కామిశెట్టి నర్సింహారావు



కామిశెట్టి నర్సింహారావు

కోదాడరూరల్,డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల పరిధిలో గణపవరం గ్రామంలోని శ్రీ రామ రంగనాయక స్వామి దేవాలయం నూతన కమిటిని ఆదివారం ఎన్నుకోవటం జరిగింది.దేవాలయ ఛైర్మన్‌గా గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ కామిశెట్టి నర్సింహారావు,ధర్మకర్తలుగా కుక్కడపు నాగేశ్వరరావు,గండమాళ్ళ వెంకటరావమ్మ,లేంకెల తిరుపతి రెడ్డి, రేపాకుల రామకోటయ్యలను ధర్మకర్తలుగా నియమించటం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి జగదీశ్వరెడ్డికి మరియు కోదాడ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుకి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా వచ్చే మే నెల చివరికల్లా నిర్మాణంలో ఉన్న ప్రహరిగోడ,దేవాలయము,తదితరపనులను పూర్తి చేసి, విగ్రహ ప్రతిష్ట చేస్తామని తెలియజేశారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాట్స్ చైర్మన్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర కాలమాని (క్యాలెండర్) ను ఎల్.బి.స్టేడియంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం యొక్క 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాయమ ఉపాధ్యాయులకు ఒరిఎంటేషన్ తరగతులను ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తామని, వ్యాయమ విధ్య అభివృద్దికి తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి పాటశాలలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులను, క్రీడా సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు.

వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ప్రతి పాటశాలలో తమకున్న వనరులు, వసతులు, ఉన్న సదుపాయాల ద్వారా, రాష్ట్రా స్థాయి మరియు జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనీ, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుండి మట్టిలోని మనిక్యలను వెలికితీసి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే విధంగా తీర్చి దిద్దాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 3,900 మంది ప్రభుత్వ వ్యాయమ విద్య ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలనీ శాట్స్ చైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డా. యస్.సోమేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బి.రాఘవ రెడ్డి, సలహాదారు డా. బాలరాజ్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అర్థరాత్రి రోడ్డు పనులను పరిశీలిస్తున్న గాంధీ

అర్ధరాత్రి ఎమ్మెల్యే గాంధీ ఆకస్మిక తనిఖీలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శనివారం అర్థరాత్రి పలు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో రూ. 1.50 కోట్ల వ్యయంతో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను అర్థరాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో అనుసరిస్తున్న నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భవిష్యత్ అవసరాల రీత్యా రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ట్రాఫిక్ సమస్య నివారణ కోసం నాణ్యతతో కూడిన రోడ్లు అవసరమని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయో లేదో తెలుసుకోవటం కోసమే ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తున్నానని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించటం కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏఈ హేమునాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

ఆస్‌బెస్టాస్‌కాలనీవాసులతో సమావేశం

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. గత కొంతకాలంగా తాము ఎదుర్కొంటున్న ఇళ్ల సమస్య, రిజిస్ట్రేషన్ల సమస్య గురించి స్థానికులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సమస్యకు పరిష్కారం చూస్తామని తెలిపారు. స్వార్థపరుల చేతిలో మోసపోవద్దని, అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని స్థానికులకు సూచించారు. టీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, భద్రయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక అకాడమీని

ప్రారంభించిన గేహ్లాట్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక కబడ్డీ అకాడమీని ఆధివారం ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ కబడ్డీ ఫిడరేషన్, ఏషియన్ ఫెడరేషన్ అధ్యక్షులు జే.ఎస్. గేహ్లాట్ అకాబమీని ఆరంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెంగాణ శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, డా. మృదుల్ భదురియ, జగదీశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నైపై హైదరాబాద్ విజయం

ఆల్ ఇండియా సబ్‌జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్



బెంగళూరు: ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్‌లో భాగంగా చెన్నైతో జరిగిన టి20 మ్యాచ్‌లో హైదరాబాద్ ఘన విజయం సాధించింది. సీ.హెచ్. అక్షయ్ ఆల్‌రౌండర్ ప్రదర్శనతో హైదరాబాద్ సునాయసంగా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. మొదట అక్షయ్ బౌలింగ్‌లో (2/5) మెరువగా, అనంతరం బ్యాటింగ్‌లో కూడా కీలకమైన 15 పరుగులు చేశాడు. దీంతో హైదరాబాద్ 5 వికెట్లతో విజయం నమోదు చేసుకుంది. హైదరాబాద్‌కు ఇది వరుసగా రెండో విజయం. ఆదివారం ఇక్కడ జరిగిన టి20 మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు హైదరాబాద్ బౌలర్ల దాటికి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 68 పరుగులే చేయగలిగింది. పొదుపుగా బౌలింగ్ చేసిన సీ.హెచ్. అక్షయ్ 5 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. మరోవైపు హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ నాగ్ ఆరు పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన హైదరాబాద్ తడబడింది. వెనువెంటనే వికెట్లు చేజార్చుకుంది. కానీ చివర్లో అక్షయ్ (15), రాహుల్ రెడ్డి (15 నాటౌట్)లు రాణించారు. దీంతో హైదరాబాద్ 8.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 69 పరుగులతో విజయం సాధించింది. ఆల్‌రౌండర్ సీ.హెచ్. అక్షయ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

షాద్‌నగర్‌లో 'టీఎంఆర్ టెర్రైన్'

హైదరాబాద్: సదా కస్టమర్ల సంతృప్తికి అంకితమైన టీఎంఆర్ గ్రూప్ కంపెనీకి చెందిన టీఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ 'టీఎంఆర్ టెర్రైన్' పేరుతో తమ తదుపరి తరానికి చెందిన శాటిలైట్ టౌన్‌షిప్‌ను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ వద్ద కిషన్ నగర్‌లో నూతనంగా ప్రారంభిస్తున్నది. ఈ సందర్భంగా టీఎంఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి జీవనశైలి మరియు మౌలిక సదుపాయాలతో పాలు అన్ని ప్రామాణిక సదుపాయాలను అందించే విధంగా టీఎంఆర్ టెర్రైన్‌ను రూపొందించామన్నారు. ఈ గ్రూప్‌కు చెందిన కంపెనీ అయిన టీఎంఆర్ టెర్రైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తన కస్టమర్లకు నాణ్యమైన సేవలతో పాటు ప్రపంచ స్థాయికి సరిసమానమైన సదుపాయాలతో రూపుదిద్దుకున్న ప్రాజెక్టులను అందించడం ద్వారా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుందని చెప్పారు.

కూకట్‌పల్లిలో లింగాయత్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జూపల్లి

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: కూకట్‌పల్లిలోని వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ని స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. లింగాయత్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు రుద్రమదేవి, రామాలయం ఛైర్మన్ ఆనందరావు, సంఘం అధ్యక్షుడు జి.నాగేంద్రప్ప, జి.మల్లికార్జున పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ పర్యటన



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఆల్విన్‌కాలనీ రెండో ఫేజ్‌లో డ్రైనేజీ రోడ్డుపైన ప్రవహిస్తుందని కాలనీవాసులు తెలపటంతో ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు



కేకును కొనుగోలు చేస్తున్న దృశ్యం

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: నూతన సంత్సరానికి స్వాగతం పలికేందుకు చిన్నా, పెద్దా అనే తేడా లేకుండ ప్రజలు ఆనందోత్సవాల నడుమ సంబురాలు నిర్వహించుకునేందుకు సిద్దమయ్యారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య వేడుకలు జరుపుకునేందుకు సర్వం సిద్దం చేసుకుంటున్నారు. అందులో భాగంగా బేకరీల వద్ద కేక్‌లు తీసుకోవడానికి ప్రజలు క్యూ కడుతున్నారు. దీంతో బేకరీల వద్ద సందడి నెలకొంది. అదే విధంగా మండల కేంద్రంలోని వెలుగు కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సవాల నడుమ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఒకరికొక్కరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వికలాంగులు

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగులు, సవ్యాంగులు వివాహం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రూ. 50వేలుగా ఉన్న మొత్తాన్ని పెంచడం ఎంతో సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి, ఎన్‌పీఆర్‌డీ గ్రామశాఖ అధ్యక్షులు అరిగె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాలకూర విష్ణు, తంగడపల్లి జడ్పీహెచ్‌ఎస్ చెర్మన్ బడేటి సత్యనారాయణ, దివ్యాంగులు మహేశ్వరి, అరుణ, వర్కాల మధు, యాదయ్య, రామాచారి, సుగుణమ్మ, లక్ష్మమ్మ, బుచ్చమ్మ, రేణుక, బియ్య సత్యనారాయణ, మహేష్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న మార్కండేయ

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: చేనేత సహకార సంఘాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గంజి మార్కండేయ, ఉపాధ్యక్షులుగా పోచంపల్లికి చెందిన రుద్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్‌కు చెందిన రాపోలు శ్రీరాములు, సమాయ కార్యదర్శిగా చౌటుప్పల్ గ్రామానికి చెందిన గోశిక ధనుంజయ, కోశాధికారిగా మోత్కూరు చెందిన వేముల నర్సయ్య, డెరైక్టర్‌లుగా బోగ అంజన్‌దాస్, తిరందాసు భిక్షమయ్య, పులిపాటి యాదగిరి, దుడుకు సత్యనారాయణ, దోర్నాల నరేందర్, కొంగరి జంగయ్య, కందగట్ల గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మార్కండేయ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

బానిస స్వభావం నుంచి మహాఆదిగలు విముక్తి కావాలి

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: బానిస స్వభావం నుంచి మహాఆదిగలు విముక్తి పొందాలని డీఎస్పీ అధినేత విశారదన్ మహారాజ్ అన్నారు. మహా ఆదిగల్లో చైతన్యం కల్గించి రాజ్యాంగ పై అవగాహన కల్పించేందుకు డీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాకాలినడక ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా విశారదన్ మహారాజ్ మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌజ్‌లో విలేకరులతో మాట్లాడారు. జంబూద్వీప జీవన విధానాన్ని తెలియజేయడం కోసం, మహాఆదిగలల్లో బానిస స్వభావము నుంచి మహారాజ్ స్వభావం లోకి రావడానికి పేర్ల చివర మహారాజ్ నామకరణం చేయడం జరుగుతుందని తెలి పారు. మహాఆదిగలు రాజ్యాంగపై అవగాహన పెంపొందించుకోవాలని, రాజ్యాంగం లో వారికి కల్పించన హక్కులను సాధించు కోవాలని ఆయన అన్నారు. 5వేల కిలోమీట ర్‌లు సాగే ఈ పాదయాత్ర అక్టోబర్ 14వ తేదిన వనపర్తిలో ప్రారంభమైన మహాకాలి నడక ఏప్రిల్ 14న వరంగల్‌లో జిల్లాలో ముగియనుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యాత్ర సమన్వయకర్త దుర్గా ప్రసాద్, మీడియా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా నాయకులు సైదులు, నరేందర్, లింగస్వామి, అంబేద్కర్, రాజు, నర్సింహా, మహేష్, వెంకటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో పర్యటిస్తున్న డీఎస్పీ నాయకులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల, డిశంబర్31 మనంన్యూస్ః కార్మికులందరూ సంఘటితంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొండా రాముగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు రూ.6లక్షల ఇన్సూరెన్స్, లైసన్స్ ఉన్న డ్రైవర్లకు రూ.5లక్షలు, అసంఘటిత కార్మికులకు 50శాతం కలిగిన వారికి రూ.20వేలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్మికుని భార్యకు, ఇద్దరు కుమార్తెలకు డెలివరీ ఖర్చులు ప్రభుత్వం భరీస్తుందన్నారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించిందన్నారు. ఆటో కార్మికులకు రోడ్డు ట్యాక్స్ పూర్తిగా రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అయిల శంకర్, శ్రీనివాస్, అక్బర్, అంజి, పెండెం వెంకన్న, శివ, బాలరాజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపేందర్

మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడిగా పాషా నియామకం



నియామక పత్రాన్ని అందుకుంటున్న పాషా

గరిడేపల్లి, డిశంబర్31 మనంన్యూస్ః మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ పాషాను భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘమైన మైనార్టీ మోర్చా హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా నియమిస్తూ జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎం.డి అస్లామ్ ఉత్తర్వులను జారీచేశారు. ఈ నియా మక పత్రాన్ని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ బీజేపీ ఇంచా ర్జి బొబ్బా భాగ్యారెడ్డిలు పాషాకు అందచేశారు. ఈ సందర్భంగా భాగ్యారెడ్డి మాట్లాడుతూ పాషా చేసిన కార్యక్రమాలను అభినందిస్తూ ఈ పదవిని అతనికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు త్రిపురం సురేందర్‌రెడ్డి, , సైదిరెడ్డి, నాగేశ్వరావు, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊతమిస్తున్న కమిటీ



మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, డిశంబర్31 మనంన్యూస్ః తిరుపతిరావు కమిటీ నివేదిక కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊతమిచ్చే విధంగా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుం జయ నాయుడు విచారం వ్యక్తం చేశారు. మం డల కేంద్రంలో ఆదివారం జరిగిన ఏఐఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్న కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రతి 10 శాతం ఫీజులు పెంచడానికి కార్పొరేట్ స్కూల్స్ వారే ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి తిరుపతిరావు కమిటీ అందచేసినట్లుగా ఉందన్నారు. 10శాతం ఫీజులు పెంచాలనే ప్రభుత్వ నిర్ణయం సామాన్యులకు భారంగా మారుతుందన్నారు. కాబట్టి ఫీజులను పెంచాలన్నా ఆలోచనను విరమించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిలకరాజు శ్రీను, నిఖిల్ చక్రవర్తి, జావీద్, లవకుమార్, శివ, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన క్యాలెండర్‌ను ఆదివారం సర్పంచ్ మాచర్ల కృష్ణ, సంఘం అధ్యక్షులు హరికృష్ణ ఆవిష్కరించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా యానాల వీరారెడ్డి 26వ వర్ధంతి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః పిడిఎస్‌యు విద్యార్థి ఉద్యమ నాయకుడు కామ్రేడ్ యానాల వీరారెడ్డి 26వ వర్దంతి ఆదివారం జిల్లాకేంద్రంలోని చంద్రా పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాయ్య మాట్లాడుతూ కామ్రేడ్ యానాల వీరారెడ్డి వద్దమాను కోట గ్రామంలో పుట్టి పెరిగి కన్న వారిని, ఊరును, ఇళ్లను వదిలి విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొంటూ నల్లగొండలో చదువుకుంటూ డిగ్రీని పూర్తిచేసి విప్లవ విద్యార్థి నాయకుడిగా ఎదిగాడన్నారు. బడుగు, బలహీన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం శ్రమించేవాడని పార్టీ ఉద్యమ అవసరాల కొరకు దేవరకొండకుపోయి జిల్లా నాయకు డిగా, జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడ న్నారు. హిందూ మతోన్మాదానికి జరిగే సభకు ప్రజలను, విద్యార్థులను తరలించే క్రమంలో స్కూటర్ యాక్సిడెంట్‌లో అమరుడైయ్యార న్నారు. ఆ అమరుని ఆశయ సాధన కోసం ప్రజలు, ప్రజాస్వామిక వాధులు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దేశోజు మధు, బొడ్డు శంకర్ ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌రెడ్డి, నాయ కులు రహీం తదితరులు పాల్గొన్నారు.

పూర్ణయ్యచారి మృతికి సంతాపం

నేరేడుచర్ల, డిశంబర్31 మనం న్యూస్ః మట్టపల్లి విశ్వ బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం వ్యవస్థాపక సభ్యుడు పెద్దోజు పూర్ణాచారి మృతి విశ్వ బ్రాహ్మణులకు తీరని లోటని ఆ సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య అన్నారు. పూర్ణాచారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నసత్ర నిర్మాణానికి ఆయన చేసిన కృసి మరువలేనిదని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సూరోజు సీతారాములు, రంగాచారి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, డిసెంబ ర్ 31,మనం న్యూస్ః మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి అభివృద్దిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీసుకరావడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషితో అన్ని రకాలుగా అభివృద్ధి కోసం మూడున్నర సంవత్సరాల్లోనే అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ శనివారం నాడు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకర్ల సమావేశంలో తెలిపారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి మూడున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధిపై రూ.2077కోట్ల నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ మొత్తంలో నిదులను సాధించడం జరిగిందన్నారు. గత 20ఏళ్లలో సాధించలేని అభివృద్ధి మూడున్నర ఏళ్లలో సాధించగలిగామని ఈ అభివృద్ధి నియోజకవర్గ పట్టణ ప్రజల కృషి ఫలితంగానే నిదులను సాధించుకున్నానని ఇంకా చాలా అభివృద్ధి పనులు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అన్ని పార్టీల నాయకులు తమకు అభివృద్ధి విషయాలపైన చర్చిస్తున్నారని, ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారని తప్పక నియోజకవర్గ అభివృద్ధికే పాటుపడి కృషి చేస్తానన్నారు. ఉమ్మడి జిల్లా నుండి హైదరాబాద్‌కు వెళ్తుంటానని హైదరాబాద్‌లో ఉండే వాళ్లు కూడా మహబూబ్‌నగర్ పట్టణానికి వచ్చేందుకు అభివృద్ధిని సాధించి వచ్చేందుకు కృషి చేస్తానని మహబూబ్‌నగర్‌లో కూడా అన్ని రకాలుగా సదుపాయాలు వసతులతో ప్రశాంతమైనటువంటి వాతావరణంతో ఉండే ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్‌తో సహా అభివృద్ధిని మహబూబ్‌నగర్ పట్టణానికి కృషి చేసేందుకు సిద్దంగా ఉన్నానని అన్నారు. ఐటీ పార్కు ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువగా పెరిగి వలసల నివారించేందుకు ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మెడికల్ కళాశాలను మహబూబ్‌నగర్ జిల్లాకు తీసుకొచ్చి కళాశాలను ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గంలో అన్ని కుల మతాలకు అతీతంగా పండుగలు వారి తేవతలను మొక్కుకొని దర్శించుకునేందుకు అన్ని వర్గాల వారు అభివృద్ధి కమ్యూనిటీహాళ్లు, బిల్డింగులు, దేవాలయాల అభివృద్ధి చేయడం జరిగిందని ఈ రకంగా అన్ని రకాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరంలో గడిపి మహబూబ్‌నగర్‌ను మరింత అభివృద్ధి పదంలోకి మార్చేందుకు నిరంతరం నియోజకవర్గ ప్రజల కృషితో జిల్లా ప్రధాన అధికారులతో చిన్న అధికారుల కృషితో అభివృద్ధికి నిరంతరం పని చేస్తానని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధే తన ద్యేయంగా పని చేస్తూ ముందుకు పోవడమే లక్ష్యం పెట్టుకున్నానని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు నియోజకవర్గ ప్రజలు , అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ చైర్‌పర్సన్ రాధాఅమర్, గ్రంథాలయచైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కేట్‌యార్డు చైర్మన్ రాజేశ్వర్, టీఆర్‌ఎస్ పట్టణ అద్యక్షులు కోరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు, టీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే

అర్‌అండ్‌బీ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులు నూతన సంవత్సరం 2018క్యాలెండర్‌ను ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సమేతంగా ఆనందోత్సవాలతో జరుపుకొని రాబోయే కాలంలో ఈ లక్షా్యల ఆకాంక్షలకు అనుగునంగా మీయొక్క కలలను నెరవేర్చుకునేందుకు పని చేసుకొని విజయం సాధించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ చైర్‌పర్సన్ రాధాఅమర్, గ్రంథాలయచైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కేట్‌యార్డు చైర్మన్ రాజేశ్వర్, టీఆర్‌ఎస్ పట్టణ అద్యక్షులు కోరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు, టీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో కుటుంబ పాలన

- **హామీలను మరిచిన ముఖ్యమంత్రి కేసీఆర్,**
- **విలేకర్ల సమావేశంలో మల్లురవి**

నవాబ్‌పేట డిసెంబర్ 31,మనం న్యూస్ ః తెలంగాణ ప్రభుత్వంలో కుటుంబ పాలన కొనసాగుతుందని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మల్లురవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ పంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిందని , ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని ఆయన అన్నాడు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎస్సీ, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించడంలో టీఆర్ ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. దీంతో పాటు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వాగ్దానాలే తప్పా అమలు పర్చడంలో ముఖ్యవంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దివాలా తీసేలా టీఆర్‌ఎస్ ప్రభుత్వతాన్ని తయాంు చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మిగులు బడ్జెట్‌తో ప్రభుత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలకు చేరువగా ఉండేలా ప్రభుత్వం కృషి చేసిన ్వటికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం అప్పుల తెలంగాణాగా తీర్చిదిదన్నారు. 2019లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బంగారు తెలంగాణ , ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా 24గంటల కరెంట్ ఇస్తానని కరెంట్ కోతలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అద్యక్షులు జహీర్‌అక్తర్, మండల అద్యక్షులు బంగ్ల రవి, మార్కేట్ సహకారం సంఘం చైర్మన్ రాంప్రసాద్, బాబర్, నవాజ్ రెడ్డి, మల్లేష్‌యాదవ్, రాజేశ్, రాంచంద్రయ్య, శ్రీను, మైనోద్దీన్ పాల్గొన్నారు.

యువసేన ఆధ్వర్యంలో ఘనంగా అనురుద్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జడ్చర్ల డిసెంబర్ 31,మనం న్యూస్ ః జడ్చర్ల పట్టణంలోని అనిరుద్‌రెడ్డి యువసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించి బైక్‌ర్యాలి నిర్వహించి రోగులకు పళ్లపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనిరుద్‌రెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాలపై గ్రామాల్లోని యువకులు పెద్ద సంఖ్యలో అనురుద్‌రెడ్డి యువసేనలో గత నెలల నుండి చేరికలు జరిగి దాదాపు 500మంది యువకులు మోటార్ సైకిళ్లతో చ ర్చర్ల పట్టణంలోని మోటార్‌సైకిల్ నిర్వహించి , జడ్చర్ల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిమ్మబాయిగడ్డ , అంబేద్కర్ విగ్రహం దగ్గర యువకులు , పెద్దలు ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ర్యాలిగా రంగారెడ్డి గూడకు బయలుదేరారు.ఆ గ్రామంలో పెద్ద సంఖ్యలో యువకులు బయలుదేరి ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనురుద్‌రెడ్డి మాట్లాడుతూ ఇంత మంది యువకులు, నన్ను అభిమానించే యువకులు నా వెంట ఉన్నందుకు, నన్ను నమ్ముకోని యువసేనకు ప్రతి ఒక్కరు న్యాయం చేస్తానన్నారు. గ్రామాల్లోని మంచినీటి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా నా వంతుగా కృషి చేస్తానన్నారు. వచ్చే సంవత్సరం 2018లో తన రాజకీయ పార్టీ తెలియజేస్తానని , రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు మీ అందరి కృషి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అనురుద్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, వంశీచంద్‌రెడ్డి, తేజ, శ్రీనాథ్‌రెడ్డి, కొత్తపల్లి రమేష్, అనిల్‌రెడ్డి, అభిషేక్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.